12 YEARS PEN POWER JOURNEY 2014 - 2026 ప్రశ్నించడం మన హక్కు
విశాఖపట్నం | హైదరాబాద్ | ఉభయ గోదావరి | ఎన్. టీ. ఆర్ | గుంటూరు | ప్రకాశం | నెల్లూరు | తిరుపతి | చిత్తూరు | కడప

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 2 సంచిక : 26 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : బాపట్ల గురువారం 1 అక్టోబర్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :2 ISSUE : 26 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : BAPATLA THU 1 OCTOBER 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Bapatla,Ongole,Visakhapatnam,Kakinada,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur





- 93 ఏళ్ల ఘన చరిత్ర కలిగిన విశాఖ పోర్టులో అసలేం జరుగుతోంది?
- దేశ ఆర్థిక వ్యవస్థకు వాణిజ్య ద్వారం... ఇప్పుడు పరిపాలనా వ్యవస్థపై ప్రశ్నలు
- కేంద్ర ప్రభుత్వ పరిధిలోని మేజర్ పోర్టా?.. కొందరు అధికారుల 'ప్రైవేట్ సామ్రాజ్యమా?'
- పైస్థాయి పెత్తనం కింద కిందిస్థాయి ఉద్యోగుల గొంతు నలిగిపోతోందా?
- కమర్షియల్ నిర్ణయాల్లో పారదర్శకత ఎంత?.. వ్యక్తిగత ప్రభావం ఎంత?
- బెర్త్ కేటాయింపు నుంచి కార్గో హ్యాండ్లింగ్ వరకు... నిర్ణయాల వెనుక అసలు వ్యవస్థ ఏమిటి?
- ఫైళ్లు తెరిస్తే కనిపించేది పారదర్శకతా?.. మరో కథా?

**'పెన్ పవర్' గ్రాండ్ రిపోర్ట్ - - ఎపిసోడ్-1**

వివరాలు 2లో..

## రష్యా సైన్యంలో చేరొద్దు..
## అది చాలా ప్రమాదకరం!
### భారతీయులకు కేంద్రం తీవ్ర హెచ్చరిక



- డబ్బు ఆశతో ప్రమాదకర మార్గంలో వెళ్లొద్దని సూచన
- పౌరసత్వం వదులుకుని మరీ కొందరు సైన్యంలో చేరుతున్నారని ఆందోళన
- ఇప్పటివరకు 139 మందిని సురక్షితంగా వెనక్కి రప్పించినట్లు వెల్లడి
- మిగిలిన వారిని రప్పించేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయని స్పష్టీకరణ

- మిగతా 2లో

# మహిళలకు ఏసీ బస్సుల్లోనూ ఉచిత ప్రయాణం

- విజయవాడలో 'పేదలకు పట్టాభిషేకం' కార్యక్రమం
- 120 ఏళ్ల నాటి సమస్యకు పరిష్కారం చూపినట్లు తెలిపిన సీఎం
- రాష్ట్రవ్యాప్తంగా 26,401 మందికి ఇళ్ల పట్టాల పంపిణీ



**పెన్ పవర్ డెస్క్:**తమ ప్రభుత్వం 120 ఏళ్ల నాటి ఇళ్ల స్థలాల పట్టాల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. విజయవాడలోని మకినేని బసవపున్నయ్య స్టేడియంలో నిర్వహించిన 'పేదలకు పట్టాభిషేకం' కార్యక్రమంలో ఆయన లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సొంత ఇల్లు అనేది పేదల జీవితకాల స్వప్నమని, దీని కోసం 40 నుంచి 50 ఏళ్లుగా ఎదురుచూస్తున్న వారు ఎందరో ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 26,401 మంది అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను అందజేశారు. ఎన్టీఆర్

- మిగతా 2లో



## మోదీ-ట్రంప్ ఫోన్ కాల్..
## వాణిజ్యం, రక్షణ, ఇంధనంపై కీలక చర్చలు

- వ్యూహాత్మక భాగస్వామ్యంపై చర్చ
- ప్రాంతీయ పరిణామాలపై అభిప్రాయాల మార్పిడి
- ప్రపంచ శాంతి, భద్రతపై చర్చ
- సన్నిహిత సంబంధాలు కొనసాగించేందుకు అంగీకారం

**పెన్ పవర్ డెస్క్:**ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బుధవారం ఫోన్‌లో మాట్లాడుకున్నారు. ఈ సందర్భంగా భారత్–అమెరికా ద్వైపాక్షిక సంబంధాల్లో కీలకమైన అంశాలపై చర్చించారు. వాణిజ్యం, రక్షణ, ఇంధనం, కీలక సాంకేతికతల రంగాల్లో ఇరు దేశాల సహకారాన్ని సమీక్షించినట్లు మోదీ తెలిపారు. ట్రంప్‌తో జరిగిన చర్చలు ఫలప్రదంగా సాగాయని మోదీ 'ఎక్స్'లో వెల్లడించారు. భారత్–అమెరికా సమగ్ర గ్లోబల్ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు సన్నిహితంగా కొనసాగాలని ఇరు దేశాల నేతలు అంగీకరించినట్లు తెలిపారు. ప్రాంతీయ, అంతర్జాతీయ పరిణామాలపైనా ఇద్దరూ అభిప్రాయాలను పంచుకున్నారు. ప్రపంచ శాంతి, భద్రతను ముందుకు తీసుకెళ్లేందుకు జరుగుతున్న ప్రయత్నాలపై

- మిగతా 2లో



## విమానాన్ని కూల్చివేసేందుకు యత్నించాడు

**పెన్ పవర్ డెస్క్:** ఫ్లైదుబాయ్ విమానంలోని ఓ పైలట్.. తోటి పైలట్‌ను కత్తితో పొడిచి, విమానాన్ని కూల్చివేసేందుకు యత్నిం చాడని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ఆరోపించారు. ప్రయాణికులు, సిబ్బంది కలిసి అతడిని కట్టడి చేసి.. పెను ప్రమాదాన్ని నివారించారని తెలిపారు.

- మిగతా 2లో

## తిరుపతి నుంచి వారణాసికి 25 బైక్‌లు.. టీడీపీ నేతల సేవా సంకల్ప యాత్ర!

- సేవా సంకల్ప యాత్రను ప్రారంభించిన పల్లా శ్రీనివాసరావు
- తిరుపతి నుంచి వారణాసి వరకు బైక్ యాత్ర
- యాత్రలో పాల్గొంటున్న 25 మంది రైడర్లు
- టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో యాత్ర నిర్వహణ
- నాలుగు రాష్ట్రాల మీదుగా ఎనిమిది రోజుల ప్రయాణం

- మిగతా 2లో

**పెన్ పవర్ డెస్క్:**ప్రధాని నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజా జీవితాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా తిరుపతి నుంచి వారణాసి వరకు చేపట్టిన 'సేవా సంకల్ప యాత్ర'ను



## 'బాబాయ్ హత్యతో అబ్బాయికే లాభం'.. జగన్ మౌనంపై మంత్రి నిమ్మల ప్రశ్నలు



- వివేకా హత్యపై మంత్రి నిమ్మల తీవ్ర ఆరోపణలు
- కేసులో కీలక వ్యక్తుల మరణాలపై ప్రశ్నలు
- రూ.40 కోట్ల సుపారీ అంశాన్ని ప్రస్తావించిన మంత్రి
- ఈడీ అటాచ్‌మెంట్‌ను ప్రస్తావించిన నిమ్మల
- అజయ్ కల్లాం వాంగ్మూలాన్ని గుర్తుచేసిన మంత్రి

**పెన్ పవర్ డెస్క్:**వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితుడు సునీల్ యాదవ్ ఇచ్చిన వాంగ్మూలంపై మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎందుకు స్పందించడం లేదని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి

- మిగతా 2లో

## ఎడిటర్ వ్యూ

### లోకేశ్.. తీసుకున్న నిర్ణయంతో ఎమ్మెల్యేలు డమ్మీలుగా మారిపోయారా?

ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలను టీడీపీ సీరియస్ గా తీసుకుంది. టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నికయిన తర్వాత జరుగుతున్న ఎన్నికలు కావడంతో నారా లోకేశ్ ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. నారా లోకేశ్ ఇప్పటికే ఎమ్మెల్యేలందరికీ స్పష్టమైన ఆదేశాలు అందచేశారు. విజయం మన వైపే ఉండాలని చెప్పారు. అలాగే అభ్యర్థుల ఎంపికలోనూ ఎమ్మెల్యేలకు అవకాశం ఇవ్వకుండా కేంద్ర పార్టీ కార్యాలయమే బాధ్యతలను తీసుకోవడం ఇప్పుడు పార్టీలో చర్చనీయంశమైంది. ఎమ్మెల్యేలు తమకు అనుకూలురైన వారిని ఎంపిక చేస్తారన్న అనుమానం లోకేశ్ కు వచ్చినట్లుంది. అలాగయితే పార్టీ కోసం కష్టపడుతూ, జెండా పట్టుకున్న వారికి అన్యాయం జరుగుతుందని భావించి లోకేశ్ ఈ నిర్ణయం తీసుకున్నారంటున్నారు. కానీ స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థులు ఎవరైనా వారిని గెలిపించుకుని రావాల్సిన బాధ్యత ఎమ్మెల్యేలపైనే పెట్టి లోకేశ్ వారికి పెద్ద బాధ్యతలను అప్పగించారు.

#### పార్టీ కార్యాలయంలోనే...

అభ్యర్థుల ఎంపికపై మంత్రి నారా లోకేశ్ పార్టీ కార్యాలయాల వేదికగా పారదర్శకమైన కసరత్తు నిర్వహించాలని కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. పార్టీ కేంద్ర కార్యాలయానికి మేయర్, ఛైర్మన్ల పేర్లను మూడింటిని పంపాలని, ప్రాధాన్యత క్రమంలో పంపాలని కోరారు. అలాగే కౌన్సిలర్ పేర్లను కూడా పంపాలని తెలిపారు. ప్రతి కౌన్సిలర్, మేయర్ , ఛైర్మన్ స్థానిక స్థానానికి ముగ్గురు సమర్థులైన అభ్యర్థుల పేర్లను పరిశీలన కోసం తెలపాలని సూచించారు. అభ్యర్థుల ఎంపికలో వారి రాజకీయ నేపథ్యం, పార్టీ కోసం వారు చేసిన సేవలు, క్షేత్రస్థాయిలో ప్రజాబలం మరియు నిజాయితీకి పెద్దపీట వేయాలని లోకేశ్ స్పష్టం చేశారు. అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను కేవలం వ్యక్తిగత సిఫార్సులకే పరిమితం చేయకుండా, పార్టీ కార్యాలయాల స్థాయిలో అధికారికంగా నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. దీనివల్ల నిజమైన కార్యకర్తలకు అన్యాయం జరగదని లోకేశ్ భావిస్తున్నారు.

#### ఎమ్మెల్యేలు నిర్ణయించిన వారే...

అయితే అభ్యర్థులను గెలిపించుకోవాలంటే ఎమ్మెల్యేలు తమకు అనుకూలురైన వారిని పోటీకి దింపి అవసరమైతే వారికి ఆర్థిక సాయాన్ని కూడా అందచేస్తారు. ఇలా పార్టీ కేంద్ర కార్యాలయం ఎంపిక చేస్తే ఎమ్మెల్యేలు ప్రచారానికే పరిమితమవుతారమోనన్న అనుమానం కూడా పార్టీ నాయకత్వంలో ఉంది. తమకు అనుకూలురైన వారైతే వచ్చే సాధారణ ఎన్నికల్లో తమకు కష్టపడి పనిచేస్తారని, అదే పార్టీ కేంద్ర నాయకత్వం ఎంపిక చేసిన వారయితే తమను ఎదిరించే అవకాశాలుంటాయన్న భావన కూడా ఎమ్మెల్యేల్లో ఉంది. ఎప్పుడైనా స్థానిక సంస్థలకు అభ్యర్థుల ఎంపిక ఎమ్మెల్యేల కనుసన్నల్లోనే జరుగుతుంది. కానీ నారా లోకేశ్ నేడు ఆ పద్ధతిని పూర్తిగా మార్చేశారు. అయితే ఇది కూటమి అభ్యర్థుల ఎంపిక విజయానికి దోహదపడుతుందా? లేక ఇబ్బందులు ఎదురవుతాయా? అన్న ప్రశ్నలు కూడా లేవనెత్తుతున్నాయి. అక్టోబర్‌లోనే స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే అవకాశం ఉందని, వాయిదా పడతాయనే తప్పుడు ప్రచారాలను నమ్మకుండా నాయకులు, శ్రేణులు పూర్తిస్థాపనతో సిద్ధంగా ఉండాలని నారా లోకేశ్ దిశానిర్దేశం చేశారు. మొత్తం మీద నారా లోకేశ్ నిర్ణయంతో ఎమ్మెల్యేలు తాము డమ్మీలమయ్యామన్న భావనలో ఉన్నారు.

### రష్యా సైన్యంలో చేరొద్దు.. అది చాలా ప్రమాదకరం!

## భారతీయులకు కేంద్రం తీవ్ర హెచ్చరిక

రష్యా సైన్యంలో చేరడం అత్యంత ప్రమాదకరమని, అటువంటి నిర్ణయాలు తీసుకోవద్దని భారత ప్రభుత్వం తన పౌరులను మరోసారి గట్టిగా హెచ్చరించింది. ఉక్రెయిన్‌తో యుద్ధం కొనసాగుతున్న నేపథ్యంలో, ఆర్థిక ప్రయోజనాల కోసం ప్రాణాలను పణంగా పెట్టవద్దని సూచించింది. ఈ మేరకు కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది. గత రెండేళ్లుగా హెచ్చరికలు జారీ చేస్తున్నప్పటికీ, కొందరు భారతీయులు రష్యా సైన్యంలో చేరుతున్నట్లు నివేదికలు అందుతున్నాయని విదేశాంగ శాఖ పేర్కొంది. అధిక ఆదాయం వస్తుందన్న ఆశతో కొందరు స్వచ్ఛందంగా రష్యా సైన్యంలో చేరి, ఆ తర్వాత సమస్యలు ఎదురైనప్పుడు భారత ప్రభుత్వాన్ని ఆశ్రయిస్తున్నారని వివరించింది. ఇది తీవ్ర ఆందోళన కలిగించే ధోరణి అని, ఇలాంటి చర్యలను ప్రభుత్వం ఏమాత్రం ప్రోత్సహించబోదని స్పష్టం చేసింది. తాత్కాలిక ఆర్థిక ప్రయోజనాల కోసం కొందరు భారతీయులు తమ భారత పౌరసత్వాన్ని వదులుకుని, రష్యా పాస్‌పోర్ట్ పొంది మరీ అక్కడి సైన్యంలో చేరుతున్న ఉదంతాలు తమ దృష్టికి వచ్చాయని విదేశాంగ శాఖ ఆందోళన వ్యక్తం చేసింది. ఇటువంటి చర్యల వల్ల తలెత్తే ప్రాణాపాయ పరిస్థితులను పౌరులు గమనించాలని హితవు పలికింది. అనధికారిక ఏజెంట్లు, కొన్ని సంస్థలు సైతం అక్రమంగా రిక్రూట్‌మెంట్లు చేస్తున్నాయని, ఇటువంటి ఉద్యోగ ఆఫర్ల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని పౌరులకు విజ్ఞప్తి చేసింది. రష్యా సైన్యంలో ఉన్న భారతీయుల భద్రతతో పాటు, వారిని త్వరగా స్వదేశానికి రప్పించేందుకు రష్యా ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపింది. ఇప్పటివరకు 139 మంది భారతీయులను సురక్షితంగా వెనక్కి రప్పించామని, మిగిలిన సుమారు రెండు డజన్ల మందిని కూడా రప్పించేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయని విదేశాంగ శాఖ వెల్లడించింది.

# నాడు విశాఖకు ‘మణిహారం’...
# నేడు ప్రశ్నల సుడిగుండం!

ఇన్వెస్టిగేషన్ టీమ్, పెన్ పవర్ విశాఖపట్నం, సెప్టెంబర్ 30

ఒకప్పుడు చిన్న సముద్ర రేవు... కాలక్రమంలో దేశ వాణిజ్యానికి కీలక ద్వారం...విశాఖ నగర అభివృద్ధితో విడదీయలేని బంధం... వేలాది కుటుంబాలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా జీవనాధారం... అదే విశాఖపట్నం పోర్టు. 1933లో ప్రారంభమైన ఈ ఓడరేవు ప్రయాణం తొమ్మిది దశాబ్దాలు దాటింది. నౌకలు వచ్చాయి... సరకు దిగింది... పరిశ్రమలు పెరిగాయి... ఉపాధి విస్తరించింది... విశాఖ నగర ఆర్థిక స్వరూపమే మారిపోయింది. ఇనుప ఖనిజం నుంచి బొగ్గు వరకు... ముడి చమురు నుంచి పెట్రోలియం ఉత్పత్తుల వరకు... ఎరువుల నుంచి ఇతర భారీ సరకు వరకు... సముద్రం నుంచి దేశ పారిశ్రామిక వ్యవస్థకు సరకు చేరే ప్రధాన ద్వారాల్లో విశాఖ పోర్టు తనదైన స్థానం సంపాదించుకుంది. అందుకే విశాఖకు పోర్టు అంటే కేవలం ఓడలు వచ్చిపోయే ప్రదేశం కాదు. అది ఉపాధి... అది వాణిజ్యం...అది పరిశ్రమ... అది నగర ఆర్థిక జీవనాడిలో ఒక భాగం.

**కానీ...**

ఇంతటి చరిత్ర కలిగిన సంస్థలో పరిపాలన, కమర్షియల్ నిర్ణయాలు, ఉద్యోగ వ్యవస్థపై ఇప్పుడు కొన్ని తీవ్రమైన ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఆ ప్రశ్నలకు సమాధానం వ్యక్తుల మాటల్లో కాదు. రికార్డుల్లో కనిపించాలి. అసలు పోర్టు ఎవరిది?..ముందుగా ఒక విషయం స్పష్టం... విశాఖపట్నం పోర్టు ఏ వ్యక్తికో, ఏ అధికారికో చెందిన ప్రైవేట్ సంస్థ కాదు... ఇది కేంద్ర ప్రభుత్వ వ్యవస్థలోని మేజర్ పోర్ట్ అథారిటీ... మరి అలాంటి సంస్థలో... వ్యవస్థ కంటే వ్యక్తులు బలంగా మారుతున్నారన్న ఆరోపణలు ఎందుకు వినిపిస్తున్నాయి? అధికారిక నిర్ణయాలు నిర్దేశిత విధానంలోనే జరుగుతున్నాయా? లేక కొందరు అధికారుల విచక్షణకు అసాధారణ ప్రాధాన్యం ఏర్పడిందా? ఫైల్‌లో ఉన్న నిబంధనే తుది మాటా? లేక ఫైల్ పట్టుకున్న వ్యక్తే తుది మాటగా మారుతున్నారా?

**ఇదే ‘పెన్ పవర్’ పరిశీలనలో మొదటి ప్రశ్న.**

రూల్ బుక్ నడుస్తోందా? వ్యక్తుల మాట నడుస్తోందా? ప్రభుత్వ వ్యవస్థలో ప్రతి నిర్ణయానికీ ఒక ప్రక్రియ ఉండాలి. ఎవరు ప్రతిపాదించారు? ఎవరు పరిశీలించారు? ఎవరు సిఫారసు చేశారు? ఎవరు ఆమోదించారు? ఏ నిబంధన కింద ఆమోదించారు? ఆ నిర్ణయానికి సంబంధించిన రికార్డు ఎక్కడుంది? ఇవన్నీ సమాధానం చెప్పగలిగితేనే పరిపాలనపై నమ్మకం నిలుస్తుంది. అందుకే విశాఖ పోర్టులో కమర్షియల్ వ్యవహారాలకు సంబంధించిన నిర్ణయాలను కూడా ఇదే కొలమానంతో చూడాల్సి ఉంది. ఒకే రకమైన వ్యవహారంలో అన్ని కంపెనీలకూ ఒకే విధానం అమలవుతోందా? ఫైళ్ల పరిష్కారంలో అనవసర ఆలస్యాలు ఉన్నాయా? ఉంటే వాటికి రికార్డుల్లో కారణాలు నమోదు చేస్తున్నారా? ఎవరి సిఫారసుతో ఏ నిర్ణయం తీసుకున్నారన్నది స్పష్టంగా కనిపిస్తుందా? ఇవి ఆరోపణలు కావు. పారదర్శక పరిపాలనలో సమాధానం ఉండాల్సిన ప్రశ్నలు.

**కిందిస్థాయి ఉద్యోగుల గొంతు ఎక్కడ?**

పోర్టు అంటే కేవలం చైర్‌పర్సన్ కార్యాలయం కాదు. కేవలం ఉన్నతాధికారుల ఏసీ గదులు కాదు. క్షేత్రస్థాయిలో పనిచేసే ఉద్యోగి నుంచి కార్యాలయంలో ఫైల్ నిర్వహించే సిబ్బంది వరకు --- వేల చేతుల సమిష్టి శ్రమతోనే వ్యవస్థ ముందుకు సాగుతుంది. అయితే... కిందిస్థాయి ఉద్యోగి పైఅధికారి నిర్ణయాన్ని ప్రశ్నించగలడా? నిబంధనలకు విరుద్ధంగా ఉందని భావించిన అంశంపై అభ్యంతరం నమోదు చేయగలడా? లేక ప్రశ్నిస్తే బదిలీ, వేధింపులు లేదా ఇతర ఇబ్బందులు ఎదురవుతాయన్న భయం ఉందా? కొంతమంది ఉద్యోగుల నుంచి వినిపిస్తున్న ‘బాసిజం’, ఒత్తిళ్ల ఆరోపణల్లో వాస్తవం ఎంత? ఇక్కడ కూడా మాటలు కాదు... ఫిర్యాదులు, విజిలెన్స్ రికార్డులు, పరిపాలనా ఉత్తర్వులు, బదిలీ పత్రాలు, శాఖాపరమైన రికార్డులే నిజాన్ని తేల్చాలి.

**కమర్షియల్ విభాగం... అసలు కథ ఇక్కడే మొదలవుతోందా?**

ఒక భారీ కార్గో నౌక విశాఖ సముద్ర జలాల్లోకి వస్తోంది అనుకుందాం. అది పోర్టుకు రావడానికి ముందే ఒక పరిపాలనా ప్రక్రియ మొదలవుతుంది. నౌక వివరాలు... కార్గో వివరాలు...బెర్త్ లభ్యత...హ్యాండ్లింగ్ ఏర్పాట్లు... షిప్పింగ్ ఏజెంట్ వ్యవహారాలు... కమర్షియల్ అంశాలు... ఇలా అనేక స్థాయిల్లో నిర్ణయాలు ఉంటాయి.

**మరి ఈ నిర్ణయాల గొలుసులో ఎవరి పాత్ర ఎంత?**

అక్కడే అసలు కథ ఉంది. ఒక ఫైలు ఎక్కడ మొదలవుతోంది? ఎన్ని టేబుళ్లు దాటుతోంది? ఎవరు వ్యాఖ్యలు రాస్తున్నారు? ఎవరు సిఫారసు చేస్తున్నారు? చివరకు నిర్ణయం ఎవరు తీసుకుంటున్నారు? అధికారికంగా ఒకరికి ఉన్న అధికారం ఎంత? ఆచరణలో వారి ప్రభావం ఎంత? ఈ రెండింటి మధ్య వ్యత్యాసం ఉందా?

బెర్త్ కేటాయింపు... ఎవరి నిర్ణయం?

పోర్టులో బెర్త్ అంటే వ్యాపారపరంగా అత్యంత కీలకమైన అంశం. నౌక వేచి ఉండే ప్రతి గంటకూ ఆర్థిక విలువ ఉంటుంది. అందువల్ల బెర్త్ కేటాయింపులో పారదర్శకత అత్యంత కీలకం. ఏ నౌకకు ఎప్పుడు బెర్త్ ఇచ్చారు? దానికి ముందు ఎన్ని నౌకలు వేచి ఉన్నాయి? ప్రాధాన్యత నిర్ణయించడానికి ఉపయోగించిన ప్రమాణాలేమిటి? ఏదైనా నౌకకు ప్రాధాన్యత ఇచ్చినట్లయితే దానికి రికార్డుల్లో కారణముందా? ఈ వివరాలను తేదీలు, సమయాలు, నౌకల వారీగా పరిశీలిస్తే చాలా ప్రశ్నలకు సమాధానాలు దొరుకుతాయి.

**కంపెనీ మారితే నిబంధన మారుతుందా?**

ఇది మరో కీలకమైన ప్రశ్న. ఒకే తరహా కార్గో... ఒకే తరహా పరిస్థితులు... వేర్వేరు కంపెనీలు. అప్పుడు నిర్ణయాలు కూడా ఒకే విధంగా ఉంటున్నాయా? లేక ఒక కంపెనీ ఫైలు వేగంగా కదిలి మరో కంపెనీ ఫైలు ఆలస్యమవుతోందా? అలా జరిగితే కారణం ఏమిటి? సాంకేతిక సమస్యా? పత్రాల లోపమా? బెర్త్ అందుబాటులో లేకపోవడమా? లేక మరేదైనా కారణమా? ఫైల్ నోటింగ్స్ ఈ ప్రశ్నకు సమాధానం చెప్పగలవు.

**‘ప్రైవేట్ సామ్రాజ్యం’ అన్న ఆరోపణ ఎందుకు?**

కేంద్ర ప్రభుత్వ పరిధిలోని ఒక మేజర్ పోర్టును “కొంతమంది అధికారుల ప్రైవేట్ సామ్రాజ్యం”గా అభివర్ణించడం చాలా తీవ్రమైన ఆరోపణ. అందుకే దానిని నినాదంగా వదిలేయడం కాదు... పరీక్షించాలి. ఒక అధికారి తనకు చట్టబద్ధంగా ఉన్న అధికార పరిధిలోనే పనిచేస్తున్నారా? లేక అధికార పరిధిని మించి నిర్ణయాలపై ప్రభావం చూపుతున్నారా? ఒక వ్యక్తి లేకుండా ఫైలు ముందుకు కదలదన్న పరిస్థితి నిజంగా ఉందా? అలా ఉంటే దానికి రికార్డు ఆధారం ఏమిటి? లేక ఇవన్నీ అసంతృప్తితో వస్తున్న ఆరోపణలేనా? రెండు అవకాశాలనూ సమానంగా రికార్డుల ముందు నిలబెట్టాల్సిందే.

**విజిలెన్స్ ఏం చెబుతోంది?**

ఇంతటి ప్రశ్నలు వినిపిస్తున్నప్పుడు మరో కీలక అంశం విజిలెన్స్. కమర్షియల్ వ్యవహారాలపై గతంలో ఫిర్యాదులు వచ్చాయా? ఏ అధికారిపైనైనా లిఖితపూర్వక ఫిర్యాదులు నమోదయ్యాయా? వాటిపై ప్రాథమిక పరిశీలన జరిగిందా? ముగిసిన ఫిర్యాదుల ఫలితం ఏమిటి? పెండింగ్‌లో ఉన్నవి ఎన్ని? ఫిర్యాదులు లేకపోతే --- ఆరోపణలకు మూలం ఏమిటి? ఇవన్నీ తెలుసుకోవాల్సిన అంశాలే.

పెన్ పవర్ ఎవరికీ ముందే తీర్పు ఇవ్వడం లేదు, ఈ కథనంలో అత్యంత ముఖ్యమైన అంశం ఇదే. ఏ అధికారినీ ముందుగానే దోషిగా ప్రకటించడం ‘పెన్ పవర్’ లక్ష్యం కాదు. అదే సమయంలో ఒక ప్రభుత్వ సంస్థలో పరిపాలన, కమర్షియల్ నిర్ణయాలు, ఉద్యోగులపై ఒత్తిళ్లు లేదా వ్యక్తిగత ప్రభావం గురించి ప్రశ్నలు తలెత్తినప్పుడు వాటిని పట్టించుకోకుండా వదిలేయడం కూడా జర్నలిజం కాదు. ఆరోపణ వస్తే ప్రశ్నిస్తాం. సమాధానం కోరుతాం. రికార్డు వెతుకుతాం. రెండు వైపుల వాదన తీసుకుంటాం. ఆ తర్వాత వాస్తవాన్ని పాఠకుడి ముందుంచుతాం.

**అదే ఈ గ్రౌండ్ రిపోర్ట్ ఉద్దేశం.**

93 ఏళ్ల ప్రతిష్ఠ...ఒక్కరి సొత్తు కాదు! విశాఖ పోర్టు ప్రతిష్ఠ ఏ ఒక్క అధికారి కంటే పెద్దది. ఏ ఒక్క విభాగం కంటే పెద్దది. ఏ ఒక్క షిప్పింగ్ కంపెనీ కంటే పెద్దది. ఎందుకంటే ఇది ప్రజా వ్యవస్థ. దేశ వాణిజ్య ప్రయోజనాలతో ముడిపడిన సంస్థ. అందుకే ఆరోపణలు అవాస్తవమైతే వాటిని రికార్డులతో ఖండించాలి. నిజమైతే బాధ్యులపై చర్య తీసుకోవాలి. కానీ... మౌనం మాత్రం సమాధానం కాదు.

‘పెన్ పవర్’ అడుగుతున్న ప్రశ్నలు

విశాఖ పోర్టులో వ్యవస్థ బలంగా ఉందా?.. వ్యక్తులు బలంగా ఉన్నారా? రూల్ బుక్ నడుస్తోందా?.. కొందరి మాటే రూల్‌గా మారుతోందా? కమర్షియల్ నిర్ణయాల్లో అందరికీ సమాన అవకాశముందా? బెర్త్ కేటాయింపులో ప్రతి నిర్ణయానికీ రికార్డు ఆధారం ఉందా? కిందిస్థాయి ఉద్యోగులు స్వేచ్ఛగా తమ అభిప్రాయం చెప్పగలుగుతున్నారా? విజిలెన్స్‌కు అందిన ఫిర్యాదులు ఏమయ్యాయి? కమర్షియల్ ఫైళ్లను బయటపెడితే కనిపించేది పారదర్శకతా?.. లేక ఇప్పటివరకు బయటకు రాని మరో కథా? సమాధానాలు ఊహల్లో వద్దు. రికార్డుల్లో కావాలి.

**అందుకే... మొదలైంది ‘పెన్ పవర్’ గ్రౌండ్ రిపోర్ట్!**

**ఎపిసోడ్--2లో...**

**“కమర్షియల్‌లో ఎవరి మాట నడుస్తోంది?”**

**నౌక రాక నుంచి బెర్త్ కేటాయింపు వరకు...**

**కార్గో హ్యాండ్లింగ్ నుంచి కమర్షియల్ నిర్ణయాల వరకు...**

**ఫైలు ఎవరి టేబుల్‌పైకి వెళ్తుంది?**

**ఎవరు సిఫారసు చేస్తారు?**

**తుది నిర్ణయం ఎవరిది?**

**రికార్డులు ఏం చెబుతున్నాయి?**

**చదువుతూనే ఉండండి పెన్ పవర్ తెలుగు, హిందీ మరియు ఇంగ్లీష్ దిన పత్రికలు**

**ఈ కథనాలపై మీ వద్ద ఆధారాలు/ అభ్యంతరాలు ఉంటే నేరుగా ఈ నెంబర్ లో కాంటాక్ట్ చేయండి : 9059465965 ,** mail id : editorpenpower@gmail.com

## ‘బాబాయ్ హత్యతో అబ్బాయికే లాభం’.. జగన్ మౌనంపై మంత్రి నిమ్మల ప్రశ్నలు

- మొదటి పేజి తరువాయి

నిమ్మల రామానాయుడు ప్రశ్నించారు. వివేకా హత్యతో అంతిమంగా లబ్ధి పొందింది జగన్, ఆయన కుటుంబ సభ్యులు, అవినాష్‌రెడ్డి అని సునీల్ యాదవ్ చెప్పినట్లు మంత్రి పేర్కొన్నారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో నిమ్మల మాట్లాడారు. సునీల్ యాదవ్ కోర్టులో తనకు ప్రాణహాని ఉందని చెప్పినా తాడేపల్లి ప్యాలెస్ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. తనను కాకుండా అంతిమ లబ్ధిదారులైన జగన్, అవినాష్‌రెడ్డి కుటుంబ సభ్యులను విచారిస్తే అసలు విషయాలు బయటకు వస్తాయని సునీల్ చెప్పినట్లు తెలిపారు.

వివేకా హత్య కేసుతో సంబంధం ఉన్న పలువురు కీలక వ్యక్తులు అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందడంపైనా మంత్రి ప్రశ్నలు లేవనెత్తారు. కసనూరు శ్రీనివాస్‌రెడ్డి, ఈసీ గంగిరెడ్డి, కువైట్ గంగాధర్‌రెడ్డి, డ్రైవర్ నారాయణ, వైఎస్ అభిషేక్‌రెడ్డి, వాచ్‌మెన్ రంగయ్య తదితరుల మరణాలపై సమాధానాలు రావాల్సి ఉందన్నారు. హత్యకు రూ.40 కోట్ల సుపారీ ఇచ్చినట్లు వచ్చిన అంశాన్ని కూడా నిమ్మల ప్రస్తావించారు. అంత పెద్ద మొత్తాన్ని ఇచ్చే ఆర్థిక సామర్థ్యం ఎర్ర గంగిరెడ్డి, శివశంకర్‌రెడ్డికి లేదని.. రాజకీయంగా లబ్ధి పొందిన జగన్ కుటుంబానికే ఆ సామర్థ్యం ఉందని ఆరోపించారు. సుపారీకి సంబంధించిన నగదులో రూ.40 లక్షలను ఈడీ అటాచ్ చేసిందని చెప్పారు. హత్య జరిగిన రోజు తెల్లవారుజామునే వివేకానందరెడ్డి చనిపోయిన విషయం జగన్‌కు తెలిసినా.. సాయంత్రం వరకు పులివెందుల వెళ్లకుండా హైదరాబాద్‌లో ఎందుకు ఉన్నారని మంత్రి ప్రశ్నించారు. నాటి ముఖ్య సలహాదారు అజయ్ కల్లాం సీబీఐకి ఇచ్చిన వాంగ్మూలాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఘటనాస్థలంలో రక్తపు మరకలను తొలగించి, గుండెపోటుగా ప్రచారం చేయడం ద్వారా ఆధారాలను మార్చేందుకు ప్రయత్నించారని నిమ్మల ఆరోపించారు. గతంలో సీబీఐ దర్యాప్తు కోరిన జగన్.. ముఖ్యమంత్రి అయ్యాక విచారణను అడ్డుకునే ప్రయత్నం చేశారని విమర్శించారు. దస్తగిరి, సునీల్ యాదవ్ వాంగ్మూలాలు, దర్యాప్తు సంస్థల నివేదికలు, గూగుల్ టేక్‌అవుట్ ఆధారాలు, ఈడీ అటాచ్‌మెంట్లు కేసులో కీలకంగా ఉన్నాయని మంత్రి అన్నారు. నిందితులు తనపై ఆరోపణలు చేస్తున్నా జగన్ స్పందించకపోవడం ప్రజల్లో అనుమానాలు పెంచుతోందని పేర్కొన్నారు. ఇప్పటికైనా వివేకా హత్యపై జగన్ ప్రజలకు సమాధానం చెప్పాలని నిమ్మల డిమాండ్ చేశారు.

## తిరుపతి నుంచి వారణాసికి 25 బైక్‌లు.. టీడీపీ నేతల సేవా సంకల్ప యాత్ర!

- మొదటి పేజి తరువాయి

ఆయన ప్రారంభించారు. 25 మంది బైక్ రైడర్లు ఈ యాత్రలో పాల్గొంటున్నారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు, సీఎం చంద్రబాబు ఆదేశాలు, మంత్రి నారా లోకేశ్ సూచనల మేరకు టీడీపీ విద్యార్థి విభాగం (టీఎన్ఎస్ఎఫ్) ఆధ్వర్యంలో ఈ యాత్ర నిర్వహిస్తున్నారు. తిరుపతిలోని అలిపిరి నుంచి శ్రీవారి ఆశీస్సులతో ప్రారంభమైన ఈ యాత్ర.. ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఉత్తర్‌ప్రదేశ్ మీదుగా సాగనుంది. సుమారు ఎనిమిది రోజుల పాటు కొనసాగి అక్టోబర్ 8న వారణాసికి చేరుకోనుంది. ఆయా రాష్ట్రాల్లో భాజపా నాయకులు యాత్రకు స్వాగతం పలకనున్నారు. టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు, యువ నేతలు కూడా ఇందులో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ప్రజా జీవితంలో నిబద్ధతతో పనిచేసే నాయకత్వానికి నరేంద్ర మోదీ, చంద్రబాబు నాయుడు నిదర్శనమని అన్నారు. సమాజ నిర్మాణం, ప్రజా సేవ కోసం నిరంతరం

కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు సాధించిందన్నారు. అదే స్ఫూర్తితో ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి, సంక్షేమం, పెట్టుబడుల ఆకర్షణకు కృషి చేస్తున్నామని పల్లా తెలిపారు. ప్రజలకు మెరుగైన పాలన అందించడమే లక్ష్యమని చెప్పారు. మోదీ 25 ఏళ్ల ప్రజా సేవను గుర్తిస్తూ నిర్వహిస్తున్న ఈ యాత్రలో భాగస్వామి కావడం ఆనందంగా ఉందన్నారు. యాత్రలో పాల్గొంటున్న బైక్ రైడర్లకు శుభాకాంక్షలు తెలిపారు.

## మోదీ-ట్రంప్ ఫోన్ కాల్.. వాణిజ్యం, రక్షణ, ఇంధనంపై కీలక చర్చలు

- మొదటి పేజి తరువాయి

చర్చించారు. ఇరు దేశాల ప్రజల ప్రయోజనాల కోసం ద్వైపాక్షిక సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని నేతలు పునరుద్ఘాటించినట్లు ప్రధానమంత్రి కార్యాలయం తెలిపింది. అలాగే భవిష్యత్తులోనూ పరస్పరం సంప్రదింపులు కొనసాగించాలని నిర్ణయించినట్లు పేర్కొంది. భారత్–అమెరికా సంబంధాల్లో వాణిజ్యం, రక్షణ, ఇంధనం, కీలక సాంకేతికతల వంటి రంగాలు ముఖ్యమైనవిగా కొనసాగుతున్నాయి. ఇరు దేశాల మధ్య వాణిజ్య సహకారం కొనసాగుతున్నప్పటికీ, ప్రస్తుతం సమగ్ర ద్వైపాక్షిక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం అమల్లో లేదని విదేశాంగ మంత్రిత్వ శాఖకు చెందిన ఇండియా–యూఎస్ ట్రేడ్ ఫెసిలిటేషన్ పోర్టల్ పేర్కొంటోంది.

గతంలోనూ మోదీ, ట్రంప్ పలుమార్లు ఫోన్‌లో మాట్లాడుకున్నారు. ఈ ఏడాది జూన్‌లో జీ7 సదస్సు సందర్భంగా ఇద్దరూ భేటీ అయి భారత్–అమెరికా సంబంధాలపై చర్చించినట్లు విదేశాంగ శాఖకు సంబంధించిన వివరాలను ఉటంకిస్తూ తాజా నివేదికలు తెలిపాయి.

## మహిళలకు ఏసీ బస్సుల్లోనూ ఉచిత ప్రయాణం

- మొదటి పేజి తరువాయి

జిల్లాలో లబ్ధిదారులకు సగటున 130 గజాల స్థలానికి పట్టాలు అందించినట్లు చెప్పారు. ఇది పేదల ఆత్మగౌరవానికి కట్టబెట్టిన పట్టాభిషేకమని, వారి చిరకాల వాంఛను నెరవేర్చామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందని, కేంద్ర ప్రభుత్వ సహకారంతో డబుల్ ఇంజన్ సర్కార్ ఇప్పుడు జెట్ స్పీడ్‌తో అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తోందని చంద్రబాబు అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా అమలు చేస్తున్నామని, కూటమి ప్రభుత్వం ప్రతీ పేదవాడికి న్యాయం చేసేందుకు అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ఇప్పటివరకు విశాఖ, మంగళగిరి, విజయవాడ కార్యక్రమాలతో కలిపి సుమారు 60,000 పట్టాలు పంపిణీ చేశామని, వాటి విలువ సుమారు రూ.52,000 కోట్లు ఉంటుందని వివరించారు. లబ్ధిదారులు ఈ ఆస్తిని అమ్ముకోవద్దని, భవిష్యత్ కోసం కాపాడుకోవాలని సూచించారు. మహిళల కోసం ‘స్త్రీ శక్తి’ పథకం కింద ఉచిత బస్సు ప్రయాణాన్ని అమలు చేస్తున్నామని, భవిష్యత్తులో ఏసీ బస్సులను కూడా కొనుగోలు చేసి వాటిలోనూ ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు.

## విమానాన్ని కూల్చివేసేందుకు యత్నించాడు

- మొదటి పేజి తరువాయి

అసమాన ధైర్యసాహసాలు, సమయస్ఫూర్తి ప్రదర్శించి.. ఎంతోమంది ప్రాణాలను కాపాడారని, వారికి సెల్యూట్ చేస్తున్నట్లు నెతన్యాహు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దాడికి పాల్పడిన పైలట్‌ను సౌదీ అరేబియా పోలీసులు అరెస్టు చేశారని వెల్లడించారు. దుబాయ్ నుంచి ఇజ్రాయెల్‌కు బయల్దేరిన ఫ్లైదుబాయ్ విమానంలో కెప్టెన్‌పై కో–పైలట్ కత్తితో దాడి చేసిన ఘటన తీవ్ర కలకలం రేపిన విషయం తెలిసిందే.

# 7, 8 వార్డుల్లో నూతన సీసీ రోడ్లకు శంకుస్థాపన

**బాపట్ల, సెప్టెంబర్ 30, (పెన్ పవర్):**
పట్టణంలోని 7, 8 వార్డుల పరిధిలో నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు బుధవారం శంకుస్థాపన చేశారు. ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు ఈ సందర్భంగా పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో బాపట్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మందపాటి ఆంద్రెయ, మాజీ పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, 7వ వార్డు ప్రెసిడెంట్ కేసన వీర రాఘవులు, 8వ వార్డు ప్రెసిడెంట్ చింతా యోసోబు, బీజేపీ పట్టణ అధ్యక్షుడు బాల నారాయణతో పాటు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు



పాల్గొన్నారు.

పెన్ పవర్
సెంట్రల్ ఆంధ్ర
ఏన్.టి.ఆర్ జిల్లా । కృష్ణా । గుంటూరు । పల్నాడు । బాపట్ల

# కార్యకర్తలకు అండగా నిలుస్తున్న పార్టీ తెలుగుదేశంపార్టీ: ఎమ్మెల్యే గళ్ళా మాధవి





**గుంటూరు, పెన్ పవర్, సెప్టెంబర్, 30,**
గుంటూరు ఏటి అగ్రహారానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త డి. అంజిరెడ్డి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, ఆయన కుటుంబానికి పార్టీ కార్యకర్తల సంక్షేమ నిధి నుంచి మంజూరైన రూ.5 లక్షల చెక్కును అంజిరెడ్డి సతీమణి దిట్టుకుంట తులసమ్మకు గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే ఽ టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యురాలు గళ్ళా మాధవి బుధవారం అందజేశారు.
**ఈసందర్భంగాఎమ్మెల్యేగళ్ళామాధవి మాట్లాడుతూ..**
పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తకు తెలుగుదేశం పార్టీ అండగా నిలుస్తుందని, కార్యకర్తల సంక్షేమం విషయంలో పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని, ఆ దిశగా కార్యకర్తల సంక్షేమ నిధి ద్వారా బాధిత కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు.
అనంతరం ఎన్డీయే కూటమి నేతల గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి, కూటమి నాయకులు మరియు కార్యకర్తల నుంచి అర్జీలను స్వీకరించారు. వారి సమస్యలను తెలుసుకుని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజా సమస్యలతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎదుర్కొంటున్న ఇబ్బందుల పరిష్కారానికి కూడా ప్రాధాన్యత ఇస్తున్నామని గళ్ళా మాధవి పేర్కొన్నారు.

# బుర్రిపాలెంలో పర్యటించిన ఉన్నత అధికారులు

**గుంటూరు, పెన్ పవర్,సెప్టెంబర్ 30 :**
తెనాలి మండలం బుర్రిపాలెంలో ఉన్నత అధికారులు బుధవారం పర్యటించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రులు అక్టోబర్ 4వ తేదీన పి.ఎం.ఏ.వై గ్రామీణ్ క్రింద మంజూరైన గృహ నిర్మాణాలకు శంకుస్థాపన చేయనున్నారు. ఈ మేరకు గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి హెప్సీబా రాణి కొర్రపాటి, జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ, కేంద్ర మంత్రి పి.ఎస్ ఏ.కె.సింగ్, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవతో ఏర్పాట్లు పరిశీలించారు. బుర్రిపాలెం గ్రామం పొలిమేరల్లో బహిరంగ సభను ఏర్పాటు చేస్తున్నారు. గ్రామంలో శంకుస్థాపన చేసిన అనంతరం, పలువురు లబ్ధిదారులతో మాట్లాడవచ్చని భావిస్తున్నారు. వీటన్నింటి దృష్ట్యా ఏర్పాట్లు పక్కాగా చేయాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఐదు వేల మంది వరకు ప్రజలు బహిరంగ సభకు హాజరు కావచ్చని అందుకు తగిన విధంగా తాగు నీరు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఇప్పటికే జిల్లా పంచాయతీ అధికారి సాయి కుమార్ ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. రహదారి మరమ్మతుల పనులు ఆర్ అండ్



బి పర్యవేక్షక ఇంజనీర్ ఆర్.శ్రీనివాస మూర్తి నేతృత్వంలో చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.జ్యోతి బసు, జిల్లా పరిషత్ ఉప ముఖ్య కార్యనిర్వహణ అధికారి సి.హెచ్. కృష్ణ, తెనాలి రెవిన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీరమణి, గుంటూరు రెవిన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీనివాస రావు, ఆర్ అండ్ బి పర్యవేక్షక ఇంజనీర్ ఆర్.శ్రీనివాస మూర్తి, గ్రామీణ నీటి సరఫరా



విభాగం పర్యవేక్షక ఇంజనీర్ కె.కళ్యాణ చక్రవర్తి, జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్, గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ జె.వి.ఎస్.ఆర్.కె.ప్రసాద్, జిల్లా పౌర సరఫరాల అధికారి పి.కోమలి పద్మ, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ వి.విజయ లక్ష్మి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.శంకర్, తహసిల్దార్ గోపాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సేవే ప్రధాని మోదీ మార్గం: రొంగల గోపి శ్రీనివాస్

**గుంటూరు, పెన్ పవర్, సెప్టెంబర్, 30,**
ప్రధాని నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజా సేవను స్ఫూర్తిగా తీసుకుని బీజేపీ ఆధ్వర్యంలో ప్రజా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రొంగల గోపి శ్రీనివాస్ తెలిపారు. సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా తూర్పు నియోజకవర్గంలోని వెంగయ్య నగర్ 4వ లైన్‌లో ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చరక కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో, ఆంధ్ర హాస్పిటల్ సౌజన్యంతో నిర్వహించిన మెడికల్ హెల్త్ చెకప్ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు.
ఈ సందర్భంగా గోపి శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఆరోగ్యంపై ముందస్తు పరీక్షలు, అవగాహన ఎంతో అవసరమన్నారు. పేదలు, బలహీన వర్గాలు, బీసీలకు వైద్య సేవలు మరింత చేరువ చేయాలన్నారు. రాజకీయ కార్యక్రమాలతో పాటు ప్రజా సేవలోనూ బీజేపీ కార్యకర్తలు ముందుండాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులోనూ వైద్య శిబిరాలు, రక్తదాన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.
బీజేపీ జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు మాట్లాడుతూ.. గత 15 రోజులుగా జిల్లాలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కూటమి నాయకులతో కలిసి పనిచేస్తూ, సేవా సంకల్ప అభియాన్ ద్వారా ప్రజలతో మరింత మమేకం కావాలని కార్యకర్తలకు సూచించారు.కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జోనల్ ఇన్‌చార్జి



తుళ్లిమిల్లి రామకృష్ణ, జిల్లా కన్వీనర్ భజరంగ్ రామకృష్ణ, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆంధ్ర హాస్పిటల్ వైద్యులు డాక్టర్ కే. నాగార్జున, డాక్టర్ పి. మౌనిక, సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# 94 మంది లబ్ధిదారులకు రూ.64.40 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు

**చీరాల, సెప్టెంబర్ 30, (పెన్ పవర్) :**
చీరాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 94 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి (CMRF) ద్వారా మంజూరైన రూ.64,40,521 విలువైన చెక్కులను ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య అందజేశారు. వైద్య చికిత్స కోసం వివిధ ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఖర్చు చేసిన బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య మాట్లాడుతూ.. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందన్నారు. వివిధ ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారు వైద్య ఖర్చులకు సంబంధించిన నగదు రసీదులతో ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకుంటే, పరిశీలన అనంతరం అర్హత మేరకు ఆర్థిక సహాయం అందిస్తారని తెలిపారు. ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని పరిరక్షిస్తూ మెరుగైన సమాజ నిర్మాణం లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని పేర్కొన్నారు.
సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్యకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.



ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్, నియోజకవర్గ పట్టణ, గ్రామ పార్టీ అధ్యక్షులు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి



**గుంటూరు, పెన్ పవార్, సెప్టెంబర్, 30,**
స్థానిక సంస్థల ఎన్నికల వేళ ఓటర్ల జాబితాలో ప్రతి ఒక్కరూ తమ ఓటును సరి చూసుకోవాలని, దీనిపై నాయకులు ఓటర్లకు దిశానిర్దేశం చేయాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనార్టీస్ కమిటీ చైర్మన్ నసీర్ సూచించారు. బుధవారం స్థానిక తూర్పు కార్యాలయంలో కూటమి నాయకులతో ఎమ్మెల్యే నసీర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గుంటూరు తూర్పు నియోజకవర్గంలో నూతనంగా రూపొందించిన ఓటర్ల జాబితాపై చర్చించారు. కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్ కార్యక్రమం ద్వారా ఓటర్ల మ్యాపింగ్ పూర్తయిందని తెలిపారు. నూతనంగా ఓటు నమోదు చేసుకున్న వారు తమ ఓటు హక్కు లభించిందో లేదో పరిశీలించుకోవాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, ప్రతి ఒక్కరూ దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సహకారంతో రెండున్నరేళ్లలో గుంటూరు తూర్పు నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అర్హులందరికీ చేరువ చేశామన్నారు. ప్రజలకు జరిగిన మంచి గురించి ప్రతి గడపకూ తెలియజేయాల్సిన బాధ్యత నాయకులదేనని స్పష్టం చేశారు. గుంటూరు మున్సిపాలిటీలో అత్యధిక మెజారిటీ కూటమి నాయకులు ఉంటే మరింత అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు, గుంటూరు నగరాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్ళేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు

# నేరాల నియంత్రణకు 'ఆపరేషన్ త్రిశూల్' జిల్లా కలెక్టర్ సి.ఎం. సాయికాంత్ వర్మ, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

**గుంటూరు, పెన్ పవర్, సెప్టెంబర్, 30,**
జిల్లాలో నేరాల నియంత్రణతో పాటు ప్రజలకు మరింత సురక్షిత వాతావరణం కల్పించేందుకు జిల్లా యంత్రాంగం ఆపరేషన్ త్రిశూల్' కు శ్రీకారం చుట్టింది.గుంటూరు కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ సి.ఎం. సాయికాంత్ వర్మ, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్తో కలిసి తొలి సమావేశం నిర్వహించారు.



ఈ సందర్భంగా మాదకద్రవ్యాల నిర్మూలన, మహిళల భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు.డ్రగ్స్ సరఫరా, వినియోగాన్ని అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని, డ్రగ్స్ హాట్‌స్పాట్లను గుర్తించి నిఘా పెంచాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలల్లో డ్రగ్స్ దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.
మహిళల భద్రతకు శక్తి టీమ్స్ ద్వారా ప్రత్యేక చర్యలు చేపట్టాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలు కఠినంగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.



జిల్లాలోని ప్రమాదకర బ్లాక్ స్పాట్లపై నెల రోజుల్లో చర్యలు తీసుకోవాలని, అమరావతి రాజధాని ప్రాంతంలో వాహనాల అతివేగాన్ని నియంత్రించేందుకు స్పీడ్ గన్స్ ఏర్పాటు చేయాలని సూచించారు.ప్రజల భద్రతకు సంబంధించిన అంశాల్లో అధికారులు నిర్లక్ష్యం వహించరాదని కలెక్టర్ స్పష్టం చేశారు.

# గాంధీ జయంతి సందర్భంగా నరసరావుపేటలో మాంసాహారం, మద్యం విక్రయాలపై నిషేధం

**నరసరావుపేట, పెన్ పవర్ సెప్టెంబర్ 30:**
ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు గాంధీ జయంతి సందర్భంగా అక్టోబర్ 2, 2026 శుక్రవారం నరసరావుపేట పట్టణ పరిధిలో మాంసాహారం, మద్యం విక్రయాలను నిషేధిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ రమ్య కీర్తన తెలిపారు.ఈ సందర్భంగా బుధవారం నాడు కమిషనర్ మాట్లాడుతూ నరసరావుపేట మున్సిపల్ పరిధిలోని మాంసం విక్రయ దుకాణాలు, మద్యం విక్రయ దుకాణాలు, మాంసాహార వంటకాలు అందించే హోటళ్లు, రెస్టారెంట్లు, సంబంధిత వ్యాపార సంస్థలను పూర్తిగా మూసివేయాలని సూచించారు.
ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘించే వారిపై ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీల చట్టం--1965, ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ కార్పొరేషన్ల చట్టం--1994 ప్రకారం చర్యలు



తీసుకుంటామని హెచ్చరించారు. అందువల్ల నరసరావుపేట మున్సిపల్ పరిధిలోని మాంసం, మద్యం విక్రయదారులు ప్రభుత్వ ఆదేశాలను తప్పనిసరిగా పాటించి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ రమ్య కీర్తన కోరారు.

# బాపట్లలో నూతన సీసీ రోడ్లకు శంకుస్థాపన

## 1, 2, 3 వార్డుల ప్రజల చిరకాల కోరికకు మోక్షం.. పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఆదేశం

**బాపట్ల, సెప్టెంబర్ 30, (పెన్ పవర్) :**
బాపట్ల పట్టణంలోని 1, 2, 3వ వార్డుల పరిధిలో నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు శంకుస్థాపన చేశారు. జమ్ములపాలెం రోడ్డు, హోసన్న మందిరం సమీపంలో బుధవారం ఈ కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా రోడ్ల నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. నాణ్యతా ప్రమాణాల్లో



ఎక్కడా రాజీ పడకుండా, అధికారుల పర్యవేక్షణలో నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు.కార్యక్రమంలో బాపట్ల మార్కెట్ యార్డు చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి, బాపట్ల పట్టణ అధ్యక్షుడు మందపాటి ఆంద్రెయ, మాజీ పట్టణ టీడీపీ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, వడ్లమూడి వెంకటేశ్వర్లు, బీజేపీ పట్టణ అధ్యక్షుడు బాల నారాయణ, 1వ వార్డు టీడీపీ అధ్యక్షుడు సోముల ప్రసాద్, 2వ వార్డు టీడీపీ అధ్యక్షుడు అంకాల శ్రీనివాసరావు, 3వ వార్డు అధ్యక్షుడు యలవుల వెంకటేశ్వర్లు తదితర టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## స్పోర్ట్స్ కోటా ఉద్యోగాలపై సమగ్ర విచారణ జరపాలి జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు



**గుంటూరు: పెన్ పవర్, సెప్టెంబర్, 30,**

ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో స్పోర్ట్స్ కోటాలో 3,677 ఉద్యోగాలు ఇచ్చారని, ఇందులో కేవలం క్రీడల్లో పాల్గొన్నారనే కారణంతో సుమారు 800 మందికి ఉద్యోగాలు కల్పించారనే ఆరోపణలు ఉన్నాయని తెలిపారు.

స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు పొందిన వారి క్రీడా సర్టిఫికెట్ల వివరాలు స్పష్టంగా వెల్లడించాల్సిన అవసరం ఉందన్నారు. స్పోర్ట్స్ కోటాలో 372 పోస్టులు అమ్ముకున్నారని కూటమి ప్రభుత్వంపై వైసీపీ అసత్య ప్రచారం చేస్తోందని విమర్శించారు.

వైసీపీ ప్రభుత్వ హయాంలో స్పోర్ట్స్ కోటాలో భర్తీ చేసిన ఉద్యోగాలపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని గాదె వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. విచారణ జరిపించకపోతే న్యాయస్థానాన్ని ఆశ్రయించి విషయాన్ని తేల్చుకుంటామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రచార కమిటీ కోఆర్డినేటర్ శిఖా బాలు, గుంటూరు మిర్చి యార్డ్ డైరెక్టర్ నక్కల వంశీకృష్ణ, నగర ఉపాధ్యక్షుడు కొండూరు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల పట్ల అనుచిత ప్రవర్తనపై చర్యలు తీసుకోవాలి షేక్ కాళేషా



**విజయవాడ,పెన్ పవర్.సెప్టెంబర్, 30,**

విజయవాడలోని దివ్యాంగుల కార్పొరేషన్, దివ్యాంగుల సంక్షేమ శాఖ ప్రధాన కార్యాలయంలో చైర్మన్ జి. నారాయణస్వామి, డిప్యూటీ డైరెక్టర్ టి. రవీంద్రను నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్ కాళేషా కలిసి వినతిపత్రం అందజేశారు.

ఒంగోలు రిమ్స్‌లో న్యూరో సర్జన్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ సామజాల హరిపై దివ్యాంగుల హక్కుల చట్టం--2016 ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. వైద్య పరీక్షలకు వచ్చే దివ్యాంగుల పట్ల అనుచితంగా ప్రవర్తిస్తున్నారని, సదరం సర్టిఫికెట్ల విషయంలో అవకతవకలకు పాల్పడుతున్నారంటూ పలువురు ఫిర్యాదులు చేసినట్లు తెలిపారు.

ఈ ఫిర్యాదులపై అక్టోబర్ 1న విచారణకు ఆదేశాలు జారీ అయినట్లు పేర్కొన్నారు. గతంలోనే ఏపీ డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కూడా చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు.

దివ్యాంగులను గంటల తరబడి వేచి ఉండేలా చేయడం, ప్రశ్నించిన వారిపై దురుసుగా మాట్లాడటం, బెదిరింపులకు పాల్పడుతున్నారనే ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కాళేషా కోరారు.

ఈ కార్యక్రమంలో ఇండియన్ డిజేబుల్డ్ ఎంపవర్మెంట్ అసోసియేషన్ అధ్యక్షులు జి. సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## గణపవరంలో ఘనంగా అయ్యప్పస్వామి చిత్రపూజ ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు



**చిలకలూరిపేట రూరల్ , పెన్ పవర్, సెప్టెంబర్ 30 :**

నాదెండ్ల మండలం గణపవరం గ్రామంలోని శ్రీ అయ్యప్పస్వామి దేవాలయంలో శబరిమలై చిత్రపూజ 41 రోజుల దీక్షా మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. అయ్యప్ప సేవాసంఘం కమిటీ ఆహ్వానం మేరకు మాజీ మంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మాలధారుల కోసం ఏర్పాటు చేసిన భారీ అన్నసంతర్పణను ఎమ్మెల్యే ప్రత్తిపాటి ప్రారంభించారు. ఆయన స్వయంగా అయ్యప్ప స్వాములకు వడ్డించి, ప్రసాద వితరణ చేశారు. అనంతరం ఆలయ అభివృద్ధి, భవిష్యత్తు నిర్వహణ తదితర అంశాలపై ఆలయ కమిటీ సభ్యులతో ఆయన ప్రత్యేకంగా ముచ్చటించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, జనసేన నాయకులు మండలనేని చరణ్ తేజ, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు, యార్డ్ డైరెక్టర్ లీలా కృష్ణ, నిర్వాహకులు మండలనేని వెంకటేశ్వరరావు, మండలనేని సుబ్బారావు, మండలనేని శ్రీనివాసరావు తదితర నాయకులు, భారీ సంఖ్యలో అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

## మహిళల వేధింపులపై ఏపీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ కీలక ప్రకటన: స్టాకింగ్ మరియు సైబర్ వేధింపులపై అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక



**పెన్ పవర్, సెప్టెంబర్ 30 :**

మహిళలు మరియు యువతను లక్ష్యంగా చేసుకుని పెరుగుతున్న సైబర్ వేధింపులు, స్టాకింగ్ వంటి అక్రమ చర్యలపై ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ స్పష్టమైన ప్రకటన చేశారు. తిరుపతిలో నిర్వహించిన స్టాకింగ్ నివారణ అవగాహన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని దిశానిర్దేశం చేశారు.

**వేధింపుల పరిధిపై స్పష్టత:**

ఒక ఫోన్ నంబర్‌ను బ్లాక్ చేసినప్పటికీ, నిందితులు వేరే నంబర్ల నుంచి పదే పదే ఫోన్ కాల్స్ చేయడం, మెసేజ్‌లు పంపడం కూడా చట్టపరంగా వేధింపుల కిందకే వస్తుందని డాక్టర్ రాయపాటి శైలజ స్పష్టం చేశారు.

మహిళలు సోషల్ మీడియాను ఉపయోగిస్తున్నప్పుడు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ వేధింపులకు గురైతే ఎలాంటి భయానికి లోనుకాకుండా వెంటనే పోలీసులకు ఫిర్యాదుచేయాలని ఆమె గట్టిగా సూచించారు. **అత్యవసర సహాయ కేంద్రాలు:** ఆపదలో ఉన్న మహిళలు తక్షణ సాయం పొందేందుకు వీలుగా ఏర్పాటు చేసిన మహిళా హెల్ప్‌లైన్ నంబర్ 181ని సంప్రదించాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ రక్షణ కోసం పోలీసు శాఖను ఆశ్రయించి ప్రాణాలను, గౌరవాన్ని కాపాడుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.

## పారిశుద్ధ్య కార్మికుల సేవలు అభినందనీయం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో వైద్య పరీక్షలు, సన్మానం



**చీరాల, సెప్టెంబర్ 30, (పెన్ పవర్):**

చీరాల మండలం తోటవారిపాలెం స్వర్ణ పంచాయతీ కార్యాలయంలో బుధవారం "స్వచ్ఛతా హీ సేవా" కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పారిశుద్ధ్య సేవలు అందిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం గ్రామ పారిశుద్ధ్య పరిరక్షణలో వారు అందిస్తున్న సేవలను గుర్తించి ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులను ఎవరూ తక్కువగా చూడరాదన్నారు. గ్రామంలో పారిశుద్ధ్య కార్మికులు అందిస్తున్న సేవలు ఎంతో కీలకమైనవని, వారు లేకుంటే గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడతాయని పేర్కొన్నారు. సమాజ ఆరోగ్యం, పరిశుభ్రత కోసం నిరంతరం పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులను ప్రతి ఒక్కరూ గౌరవించాలని కోరారు.

కార్యక్రమంలో స్వర్ణ పంచాయతీ కార్యదర్శి మేడికొండ భారతి, జనసేన పార్టీ నాయకులు గూడూరు శివరాం ప్రసాద్, తెలుగుదేశం పార్టీ నాయకులు నాదెండ్ల కోటేశ్వరరావు, పోసా హరిబాబు, స్వర్ణ గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాండ్రపేట, నవాబు పేట అంగన్వాడీ కేంద్రాల్లో అంగన్వాడీ ఉత్సవం పౌష్టికాహారం, అంగన్వాడీ సేవలపై మహిళలకు అవగాహన



**చీరాల, సెప్టెంబర్ 30, (పెన్ పవర్) :**

జాండ్రపేట, నవాబు పేట అంగన్వాడీ కేంద్రాల్లో అంగన్వాడీ ఉత్సవ కార్యక్రమాలను బుధవారం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి గర్భిణులు, బాలింతలు, మూడు నుంచి ఆరు సంవత్సరాల వయస్సు గల చిన్నారులు, వారి తల్లులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన పౌష్టికాహారం, పోషకాహారం వల్ల కలిగే ప్రయోజనాలు, చిన్నారుల ఆరోగ్యసంరక్షణపై తల్లులకు అవగాహన కల్పించారు. అలాగే మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలకు అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహిస్తున్న ప్రీస్కూల్ కార్యక్రమాలు, అందిస్తున్న వివిధ సేవల గురించి వివరించారు. ప్రతి మహిళ అంగన్వాడీ కేంద్రాల్లో అందుతున్న సేవలను తెలుసుకుని సద్వినియోగం చేసుకోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు సిబ్బంది తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారుల ఆరోగ్యం, పోషణ, ప్రాథమిక విద్యకుసంబంధించినసేవలుఅందుతున్నాయనివివరించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ బి. సునంద, అంగన్వాడీ కార్యకర్తలు నాగేంద్రం, అస్మత్, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోషణ మాసంలో ఘనంగా అంగన్వాడీ ఉత్సవం పౌష్టికాహారంతో పిల్లలు, తల్లుల్లో ఆరోగ్యం--శక్తి పెంపు



**వేటపాలెం, సెప్టెంబర్ 30, (పెన్ పవర్) :**

వేటపాలెం ఐసీడీఎస్ ప్రాజెక్టు దేశాయిపేట సెక్టార్ పరిధిలోని కేపాల్ కాలనీ, విజయనగర్ కాలనీలలో పోషణ మాస ఉత్సవాల్లో భాగంగా అంగన్వాడీ ఉత్సవం నిర్వహించారు. ఈకార్యక్రమంలో గర్భిణులు, బాలింతలు, చిన్నారులు, తల్లులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సెక్టార్ సూపర్‌వైజర్ సజ్జా లీలావతి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహార రకాలు, వాటిని పిల్లలు, తల్లులు ఎంత మోతాదులో తీసుకోవాలి, వాటి ద్వారా లభించే పోషక విలువలు, శరీరానికి అందే శక్తి తదితర అంశాలపై అవగాహనకల్పించారు. సమతుల్యఆహారంతీసుకోవడం ద్వారా పిల్లల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు, తల్లుల ఆరోగ్య పరిరక్షణకు ప్రయోజనం ఉంటుందని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 సంవత్సరాలప్రజాసేవను పురస్కరించుకుని అంగన్వాడీ ఉత్సవాల నిర్వహణలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు లక్ష్మి, సుజాత, సుబ్బయమ్మ, హెల్పర్లు పద్మావతి, జానీకమ్మతో పాటు గ్రామ పెద్దలు, చిన్నారులు, తల్లులు పాల్గొన్నారు.

## సేవల స్ఫూర్తికి స్మరణ.. గుద్దంటి శ్రీనివాస ప్రసాద్‌కు ఘన నివాళి







**చీరాల, సెప్టెంబరు 30 (పెన్ పవర్):**

సర్వమిత్ర వ్యాయామ సంఘం, పేరాల మాజీ వెయిట్ లిఫ్టింగ్ కోచ్, రిటైర్డ్ డి.ఎస్.డి.ఓ. గుద్దంటి శ్రీనివాస ప్రసాద్ ప్రథమ వర్ధంతి సందర్భంగా అక్టోబర్ 1న సంస్మరణ సభ నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పేరాలలోని సర్వమిత్ర వ్యాయామ సంఘం ఆవరణలో గురువారం ఉదయం 11 గంటలకు ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. అనంతరం వైకుంఠ సమారాధన నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

క్రీడా రంగంలో గుద్దంటి శ్రీనివాస ప్రసాద్ చేసిన సేవలు చిరస్మరణీయమని పలువురు ప్రముఖులు పేర్కొన్నారు. సర్వమిత్ర వ్యాయామ సంఘం ద్వారా ఎంతోమంది విద్యార్థులకు వ్యాయామం, వెయిట్ లిఫ్టింగ్‌లో శిక్షణ అందించి, వారిని క్రీడా రంగంలో రాణించేలా తీర్చిదిద్దారు. పలువురు విద్యార్థులు స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు సాధించేలా ఆయన అందించిన శిక్షణ, ప్రోత్సాహం ఎంతో ఉపయోగపడిందని గుర్తుచేశారు.

చీరాల ప్రాంతంలో సర్వమిత్ర వ్యాయామ సంఘం ద్వారా ఆయన ఏర్పరిచిన ప్రత్యేక గుర్తింపు నేటికీ కొనసాగుతోందని పలువురు తెలిపారు. శ్రీనివాస ప్రసాద్ భౌతికంగా దూరమైనా, ఆయన అందించిన సేవలు, ఆయన తీర్చిదిద్దిన క్రీడాకారుల రూపంలో ఎప్పటికీ నిలిచిపోతాయని అన్నారు.

శ్రీనివాస ప్రసాద్ వారసత్వాన్ని ఆయన కుమారులు కొనసాగిస్తూ ప్రజలకు సేవలందిస్తున్నారని కుటుంబ సభ్యులు తెలిపారు. పెద్ద కుమారుడు గుద్దంటి వెంకట పున్నారావు, ఆయన సతీమణి డాక్టర్ రాధిక వైద్యరంగంలో సేవలందిస్తున్నారు. చీరాల ప్రాంతంలో సాయి శ్రీజ హాస్పిటల్స్‌ను స్థాపించి గర్భిణులు, సంతానలేమి సమస్యలతో బాధపడుతున్న వారికి ప్రత్యేక వైద్య సేవలు అందిస్తూ ప్రజల ఆదరణ పొందుతున్నారని పేర్కొన్నారు. రెండో కుమారుడు గుద్దంటి భాను బాలాజీ కూడా కుటుంబ బాధ్యతలను కొనసాగిస్తున్నారు.

తండ్రి ఆశయాలను కొనసాగిస్తూ ప్రజలకు సేవ చేయడం తమ బాధ్యతగా భావిస్తున్నామని కుటుంబ సభ్యులు తెలిపారు. శ్రీనివాస ప్రసాద్ ప్రథమ వర్ధంతి సందర్భంగా నిర్వహించే సంస్మరణ సభకు బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, క్రీడాభిమానులు, ఆయన శిష్యులు పెద్ద సంఖ్యలో హాజరై నివాళు లర్పించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఆయన కుమారులు గుద్దంటి వెంకట పున్నారావు, గుద్దంటి భాను బాలాజీతో పాటు కుటుంబ సభ్యులు పాల్గొననున్నారు.

## గ్రామీణ ప్రజారోగ్యమే లక్ష్యంగా మెగా మెడికల్ క్యాంపులు: జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు ఆధ్వర్యంలో

**-సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా లింగంగుంట్ల ఏరియా ఆసుపత్రిలో ఉచిత వైద్య శిబిరం ప్రారంభం**
**-13 విభాగాల నిపుణులతో ఉచిత పరీక్షలు.. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు 3 నెలల ఉచిత మందులు**
**-త్వరలోనే ఆసుపత్రిలో ఖాళీల భర్తీ, అత్యాధునిక ఎంసీహెచ్ బ్లాక్ నిర్మాణం**







**నరసరావుపేట, పెన్ పవర్ సెప్టెంబర్ 30:**

గ్రామీణ, మారుమూల ప్రాంతాల ప్రజలు ప్రభుత్వ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని, వారి ఆరోగ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, స్థానికశాసనసభ్యులుడాక్టర్ చదలవాడ అరవిందబాబు పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజా జీవితంలో, ప్రభుత్వ అధినేతగా 25 వసంతాల సుదీర్ఘ సేవలను పూర్తి చేసుకున్న సందర్భంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 17 వరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం నరసరావుపేట లింగంగుంట్ల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఉచిత మెగా మెడికల్ క్యాంప్‌ను కలెక్టర్, ఎమ్మెల్యే కలిసి ప్రారంభించారు. ముందుగా క్యాంపు వద్ద రోగుల పేర్ల నమోదు ప్రక్రియ, ల్యాబ్ సౌకర్యాలు, ఉచిత మందులు, యాంటీబయాటిక్స్, ఓఆర్ఎస్ ప్యాకెట్ల నిల్వలను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ ఈ శిబిరంలో జనరల్ మెడిసిన్, కార్డియాలజీ, గైనకాలజీ, పీడియాట్రిక్స్, ఆంకాలజీ, సైకియాట్రీ వంటి 13 విభాగాలకు చెందిన నిపుణులైన వైద్యులు సేవలందిస్తున్నారని తెలిపారు. రక్త పరీక్షలు, బోన్ డెన్సిటీ, ఈసీజీ, కంటి పరీక్షలను ఉచితంగా నిర్వహించడంతో పాటు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే నిరుపేదలకు 3 నెలలకు సరిపడా ఉచిత మందులను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. తీవ్రమైన వ్యాధులు ఉన్న రోగుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి ఉన్నత చికిత్స అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. లింగంగుంట్ల ఆసుపత్రిలో సేవల క్రమబద్ధీకరణలో భాగంగా ఇప్పటికే పాత ఆసుపత్రి నుంచి గైనకాలజీ వార్డును ఇక్కడికి తరలించామని, త్వరలోనే బ్లడ్ బ్యాంక్, మార్చురీలను కూడా మారుస్తామని తెలిపారు. పాత ఆసుపత్రి స్థలంలో గుంటూరు జీజీహెచ్ తరహాలో అత్యాధునిక 'ఎంసీహెచ్ బ్లాక్' నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామన్నారు. క్షేత్రస్థాయిలో ఉన్న వాలంటీర్లు, ఆశా కార్యకర్తలు మారుమూల గ్రామీణ ప్రజలకు ఈ క్యాంపులపై విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. స్థానిక శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ పల్నాడు ముఖద్వారమైన నరసరావుపేటలో 75 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ ఏరియా ఆసుపత్రి ద్వారా ప్రజలకు అత్యుత్తమ వైద్యం అందుతోందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సహకారంతో ఆసుపత్రిని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. త్వరలోనే ఆసుపత్రిలోని సిబ్బంది ఖాళీలను భర్తీ చేయడంతో పాటు వచ్చే ఏడాది నాటికి ఎంసీహెచ్ బ్లాక్ మంజూరు కానుందని వివరించారు. వైద్యులు, నర్సులు, శానిటేషన్ సిబ్బంది ఆసుపత్రిని తమ స్వంత సంస్థగా భావించి పేద రోగులకు అంకితభావంతో సేవలందించాలని కోరారు. అనంతరం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సతీష్ బాబు మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రజలు తమ ఆరోగ్యాన్ని, కుటుంబ సభ్యుల ఆరోగ్యాన్ని కాపాడుకుంటామని అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రత్నమన్మోహన్, డీజీహెచ్ఎస్ ప్రసూన, ఆర్ఎంఓ ఏడుకొండలు, జిల్లా వ్యాక్సినేషన్ అధికారి హనుమకుమార్, వైద్యులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ నరసరావుపేట లక్ష్యంగా స్వచ్ఛతా హీ సేవ -- 2026

## కళాజాత కార్యక్రమాలతో స్వచ్ఛతపై ప్రజలకు అవగాహన

**ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు**

**నరసరావుపేట, పెన్ పవర్ సెప్టెంబర్ 30:**
కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలఆదేశాల మేరకు నరసరావుపేట పురపాలక సంఘం పరిధిలో స్వచ్ఛతా హీ సేవ -- 2026 కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నారు. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు పట్టణంలోని 1 నుంచి 34 వార్డుల్లో వివిధ స్వచ్ఛతా కార్యక్రమాలు చేపడుతున్నారు.

ఇందులో భాగంగా బుధవారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో కళాకారులచే కళాజాత కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు స్వచ్ఛత, పారిశుద్ధ్యం, ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. కళాజాత ద్వారా ప్రజలకు సులభంగా అర్థమయ్యే రీతిలో స్వచ్ఛతపై సందేశాలను అందించారు.

నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు, మున్సిపల్ కమిషనర్ రమ్య కీర్తన ఆధ్వర్యంలో







ఈ కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణ ప్రజలు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, చెత్తను తడి, పొడి చెత్తగా వేరు చేసి పారిశుద్ధ్య సిబ్బందికి అందించాలని సూచించారు.

బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, స్వచ్ఛ నరసరావుపేట సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అధికారులు పిలుపునిచ్చారు. స్వచ్ఛతా కార్యక్రమాల్లో ప్రజలు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమములు బస్టాండ్ సెంటర్, ప్రకాష్ నగర్ రిక్షా సెంటర్, మోర్ సెంటర్, సత్తెనపల్లి రోడ్ కోట సెంటర్ మరియు రద్దీగా ఉన్న ప్రధాన రహదారుల లో జరిగింది.

స్వచ్ఛభారత్ -- వికసిత భారత్ లక్ష్య సాధనలో భాగంగా స్వచ్ఛ నరసరావుపేట నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు, మున్సిపల్ కమిషనర్ రమ్య కీర్తన కోరారు.

## 26 వేల పేద కుటుంబాలకు పట్టాలతో భరోసా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**విజయవాడ, పెన్ పవర్, సెప్టెంబర్, 30,**
విజయవాడలోనిమాకినేనిబసవపున్నయ్య స్టేడియంలో నిర్వహించిన 'పేదలకు పట్టాభిషేకం' కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఎన్టీఆర్ జిల్లాలో 26,401 పేద కుటుంబాలకు ఇంటి స్థలాలపై హక్కులు కల్పిస్తూ పట్టాలు పంపిణీ చేశారు. 707 ఎకరాల్లో రూ.28,112 కోట్ల విలువైన భూములకు పేదలకు హక్కులు కల్పించినట్లు సీఎం తెలిపారు. విశాఖ, మంగళగిరితో కలిపి ఇప్పటివరకు సుమారు 60 వేల పేద కుటుంబాలకు పట్టాలు అందించినట్లు పేర్కొన్నారు.

రాష్ట్రంలో దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలనుఒక్కొక్కటిగాపరిష్కరిస్తున్నామచంద్రబాబు చెప్పారు. అభివృద్ధి, సంక్షేమం, సంపద సృష్టికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు.పోలవరం పూర్తి చేసి సాగు, తాగునీటి సమస్యలను పరిష్కరించడమే లక్ష్యమని తెలిపారు. వచ్చే మూడేళ్లలో రూ.35 వేల





కోట్లతో 36 ప్రాజెక్టులు పూర్తి చేస్తామని చెప్పారు. మహిళల ఉపాధి విషయంలో విశాఖ, విజయవాడ కీలకంగా ఉన్నాయని సీఎం పేర్కొన్నారు. ఇప్పటికే 5.5 లక్షల ఇళ్లను పూర్తి చేశామని, వచ్చే ఏడాదిలో మరో 5.5 లక్షల ఇళ్లను అందిస్తామని తెలిపారు.అమరావతి--విజయవాడ--గుంటూరు ప్రాంతాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తామని చంద్రబాబు అన్నారు. పట్టణాల్లో రూ.50 వేల కోట్లు, గ్రామీణ ప్రాంతాల్లో రూ.11 వేల కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు.

కూటమి ప్రభుత్వం ప్రతి అడుగూ స్వర్ణాంధ్ర సాధన దిశగానే ఉంటుందని సీఎం స్పష్టం చేశారు. కార్యక్రమంలో మంత్రులు, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంబేద్కర్ రాజ్యాంగాన్ని ఆదర్శంగా తీసుకోవాలి కానీ హిట్లర్ నైజాములను ఆదర్శంగా తీసుకుంటుండు-- మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆరోపణ

**జగిత్యాల జిల్లా పెన్ పవర్, సెప్టెంబర్, 30,**
జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలో పత్రికా విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి

**జీవన్ రెడ్డి మాట్లాడుతూ...**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా జగిత్యాల జిల్లాలో ముందస్తు అరెస్టులు చేయడం బీ ఆర్ ఎస్ కార్యకర్తలకు ఆశ్చర్యం కలిగిస్తుంది అందరూ రైతులు వారిని నిర్బంధిస్తే పొలానికి కరెంటు ఎవరు పెడతారు రేవంత్ రెడ్డి మంచి పనులు చేస్తే ఇలా ముందస్తు అరెస్టు చేయాల్సిన అవసరం లేదు

ఎలినినో ప్రభావంతో రాష్ట్రంలో తీవ్ర కరువు ఏర్పడే పరిస్థితి ఉంది

ఖరీఫ్ ఉన్న పంటలను కాపాడేందుకు ఎస్సారెస్పీ నుండి నీళ్లు ఇవ్వడం లేదు కనీసం విద్యుత్ అయినా ఇచ్చి పూర్తిస్థాయిలో పంటలు కాపాడే బాధ్యత ప్రభుత్వంపై ఉంటదా ఉండదా -?

కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కోవిడు సమయంలో కూడా కేసీఆర్ 24 గంటలవిద్యుత్ ఇచ్చి పంటలను కాపాడడం జరిగింది

కాల్వ నీరు ఇవ్వలేకపోతున్నారు ఎస్సారెస్పీ 46 టీఎంసీలు ఉన్నది దానికి ఇంకొక 20 టిఎంసి అదనంగా జోడించినట్టయితే రబి పంటకు నీరు ఇచ్చే అవకాశం ఉంటుంది

ప్రాణహిత నది మేడిగడ్డ వద్ద లక్ష క్యూసెక్కుల నీరు పోతుంది

కన్నెపల్లి పంప్ హౌస్ నుండి 93.5 లెవెల్ లో మేడిగడ్డతో సంబంధం లేకుండా ఎగువకు నీరును అన్నారంకు అక్కడి నుండి పశీదిళ్లకు పశీదిళ్ల నుండి ఎల్లంపల్లికి ఎత్తిపోయవచ్చు

ఎల్లంపెల్లికి ఇన్ ఫ్లో తగ్గింది కాబట్టి నంది మేడారం పంపోవుకి లిఫ్ట్ ఆపినారు కింద ప్రాణహిత నీరు వృధాగా పోతున్నది

ఇప్పటికీ అయిన మనం ఎస్సారెస్పీని నిండుకుండలా చేసుకోవచ్చు 90 టిఎంసి నింపుకునే అవకాశం ఉన్నది

మల్లన్న సాగర్ కానీ రంగనాయక సాగర్ గాని కొండపోచమ్మ సాగర్ ఈ జలాశయాలు అన్ని కేసీఆర్ ముందు చూపుగా నిర్మాణం చేయడం జరిగింది

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణమే ఇటువంటి కరువును ఎదుర్కోవడానికి కేసీఆర్ ముందు చూపుగా కాళేశ్వరం నిర్మాణం చేశారు

కేంద్ర జల విద్యుత్ పరిశోధన నివేదిక ఇచ్చారు వారి నివేదిక ప్రకారం అన్నారం సుందిళ్ల వాటికి ఏ విధమైన ఇబ్బందులు లేవు ఆ రెండింటిని వినియోగించుకోవచ్చు అని నివేదిక ఇచ్చారు

మేడిగడ్డ 8 బ్లాక్ లలో ఒక బ్లాక్ దెబ్బ తిన్నది అందులో పియర్స్ మాత్రమే దెబ్బతిన్నాయి దానిని మరమ్మతులు చేసుకుంటే సరిపోతుందని అన్నరు

ఏ అవసరం లేనిది అన్నారం,పంది దిళ్లకు నిన్న ఉత్తంకుమార్ రెడ్డి ఢిల్లీకి పోయి మేము డిఫెన్స్ వల్ల సహకారం తీసుకుంటాం అనడం ఆశ్చర్యం కలుగుతుంది

తెలంగాణ ఇంజనీర్లు కనీసం అన్నారం సుందిళ్లను పరిశీలించి వినియోగంలోకి తేలేరా!!



ఇదంతా ఒక కుట్ర ఇది ఎత్తిపోయాలంటే విద్యుత్ కావాలి ఇది ఎత్తిపోస్తే కేసీఆర్ కు ఎక్కడ పేరు వస్తుందో రేవంత్ రెడ్డి ఆలోచన అంతా ఏ విధంగా కేసీఆర్ ని దోషిగా చూపించే ప్రయత్నం తప్ప ఏం చేయడం లేదు

ఉత్తర తెలంగాణ అన్ని అవకాశాలు ఉండి కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం సాగునీటి సౌకర్యం పొందే అవకాశం ఉంది విద్యుత్ థర్మల్ పవర్ ఎంత అంటే అంత జనరేట్ చేసుకొని విద్యుత్ కొరత లేకుండా అంతరాయం లేకుండా పంటలకు సరిపడే విద్యుత్ పొందే అవకాశం ఉంది

రేవంత్ రెడ్డి అసమర్థ పాలన ఆయన పాలన వైఫల్యం వల్ల రైతాంగం ఇక్కట్లు కొట్టొచ్చినట్లు కనబడుతున్నాయి

ప్రజాస్వామ్యంలో కనీసం ప్రశ్నించే హక్కు కూడా లేదా

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందే ప్రజాస్వామ్య హక్కులు నిలబెట్టుకునే కొరకు ఏర్పాటు చేసుకున్నాం అటువంటి తెలంగాణ రాష్ట్రంలో ఈ నిర్బంధమేంటి మళ్లీ నైజాం ప్రభుత్వ కాలానికి పోతున్నట్టు కనిపిస్తుంది

రేవంత్ రెడ్డి అసెంబ్లీలోనే అంటుండు నైజాం ప్రభుత్వం మెరుగ్గా ఉండే అని రేవంత్ రెడ్డి మదిలో నెత్తిలో హిట్లర్ నైజాం కూర్చున్నారు

ఆయనకు పాలన అంటే హిట్లర్ నైజాం గుర్తుకువస్తారు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంబేద్కర్ రాజ్యాంగాన్ని ఆదర్శంగా తీసుకోవాలి కానీ హిట్లర్ నైజాములను ఆదర్శంగా తీసుకుంటుండు

ఈ నిర్బంధణాలు ఏంటి అందరూ రైతు బిడ్డలు మీరు ఉన్న కరెంటును ఎలా వినియోగించుకోవాలని ఆలోచన చేసే రైతును నిర్బంధంగా పోలీస్ స్టేషన్లో పెడితే వ్యవసాయం ఏం కావాలి

వరి పంటలు పొట్టకు వచ్చినాయి ఎరువులు లేవు ఆప్ ధ్రువీకించబడదు

రాష్ట్రంలో సాగునీరు లేదు ఎరువులు లేవు కరెంటు లేదు

ఈరోజు సిరిసిల్లకు వచ్చి ఏం గొప్పలు చెప్పుకుందాం అనుకుంటున్నావు

పక్కనున్న మహారాష్ట్ర ప్రభుత్వం రైతులకు తక్షణ సహాయం కింద 5000 కోట్లు ఆర్థిక సహాయం ప్రకటించింది

ఇక్కడ నీకు సోయిలేదు ఈరోజు సిరిసిల్లకు వస్తున్నావు కరువు మండలాల గురించి రాష్ట్రంలో రైతాంగం దొరుకుతున్న దుర్భిష్ట పరిస్థితులు సాగునీరు అందింప చేయలేకపోవడము కరెంటు ఇయ్యలేకపోవడం ఎరువులు అందింపజేయలేకపోవడం దానిపై స్పందించు ముఖ్యమంత్రి కి ఈర్షద్వేషాలు ఉండకూడదు

రాజ్యాంగ ప్రమాణం చేసేటప్పుడే చెప్తావ్ రాగద్వేషాలకు అతీతంగా రాజ్యాంగ బద్ధంగా పాలన చేస్తాను అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కడుపునిండా ఈర్ష ద్వేషాలే

అక్రమ నిర్బంధనలతోటి తెలిసి వస్తుంది ముఖ్యమంత్రి ఆలోచన ఏ విధంగా కనబడుతుందని ఉదయం పోలీస్ ఉన్నతాధికారులతో మాట్లాడుతుంటే మాకు ఉండే ఆదేశాలు మాకు ఉన్నాయి సార్ అని అంటున్నారు

అక్రమ నిర్బంధనలను అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం

రబిని కాపాడాలంటే ఎస్సారెస్పీకి నీళ్లు ఎత్తిపోయాలి రేవంత్ రెడ్డి రక్షణశాఖ సహాయం తీసుకున్నాడు అంటే ఆయన అసమర్థత కనిపిస్తుంది

కెసిఆర్ గారు ఎర్రవెల్లిలో ఏదో ఆక్రమించుకున్నాడు అని రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మొరిగినాడు కానీ 325 సర్వేలో ఏమీ తేలలేదు ఏం చేయాలో ఇప్పుడు రేవంత్ రెడ్డికి తోచడం లేదు

కెసిఆర్ గారు ఎన్నికల అఫిడవిట్లో ఎంత పేర్కొన్నారో అంతే కలిగి ఉన్నారు

సర్వే నెంబర్ 325 లో ఎవరు సాగులో ఉన్నారో వారికే నోటీసులు ఇచ్చారు

అక్కడ సాగులో ఉన్న వారంతా దళితులు అందరూ ఏ విదంగా సాగులో ఉన్నారో ఆధారాలు సమర్పిస్తున్నారు

అక్కడ ఏం లేదు ఆ కోపం తోని తెలంగాణ రైతుల కడుపులు కలిస్తే ఎలా

కేసీఆర్ మీద కోపంతో రేవంత్ రెడ్డి రైతాంగం కడుపు కాలుస్తున్నాడు

మహారాష్ట్ర ప్రభుత్వం ఏం చేసిందో తెలుసుకో లేకపోతే గూగుల్లో సెర్చ్ చెయ్

ప్రాణహిత నది జిల్లాల్లో లక్ష క్యూసెక్కుల నీరు క్రిందకు వృధాగా పోతుంది అది పోలవరం కు పోతుంది మన రేవంత్ రెడ్డి గారు చంద్రబాబు నాయుడుకు గురుదక్షిణ కింద సమర్పించుకుంటున్నాడు

బీ ఆర్ ఎస్ కార్యకర్తలు అంతా రైతులు వారిని నిర్బంధిస్తే పంటలకు కరెంటు ఎవరు పెడతారు ఈ అక్రమ నిర్బంధాలను తీవ్రంగా ఖండిస్తున్నాం అరెస్టు చేసిన వారిని విడుదల చేయండి

## పల్నాడు జిల్లా నరసరావుపేటలో అధికారుల మెరుపు దాడులు




**మెడికల్ షాపులు, హోటళ్లపై ఏకకాలంలో ఆకస్మిక తనిఖీలు**

**ఐదు బృందాలుగా విడిపోయి విస్తృత తనిఖీలు.. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు**




**నరసరావుపేట, పెన్ పవర్ సెప్టెంబర్ 30:**
పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణంలో బుధవారం డ్రగ్ కంట్రోల్, ఫుడ్ కంట్రోల్, విజిలెన్స్ అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. మెడికల్ షాపులు, హోటళ్లలో ఏకకాలంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. డ్రగ్ కంట్రోల్, ఫుడ్ కంట్రోల్, విజిలెన్స్, ఈగల్ బృందాలు సంయుక్తంగా ఈ తనిఖీలు నిర్వహించాయి. రాష్ట్ర ఈగల్ బృందం డైరెక్టర్ అరుణ్ బాబు ఆధ్వర్యంలో అధికారులు ఐదు బృందాలుగా విడిపోయి నరసరావుపేటలోని పలు ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. మెడికల్ షాపుల్లో మందుల నిల్వలు, విక్రయాలకు సంబంధించిన అనుమతులు, నిబంధనల అమలు తదితర అంశాలను పరిశీలించారు. అనుమతులు లేకుండా విక్రయిస్తున్నట్లు గుర్తించిన మందులను అధికారులు స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు.

అదేవిధంగా పట్టణంలోని పలు హోటళ్లలో ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రత, అనుమతులు, నిబంధనల అమలును అధికారులు తనిఖీ చేశారు. ఆహార కల్తీకి సంబంధించిన ఆరోపణల నేపథ్యంలో ఐదు హోటళ్లపై చర్యలు తీసుకుని సీజ్ చేసినట్లు అరుణ్ బాబు వేలేకరుల సమావేశంలో తెలిపారు. సంబంధిత హోటళ్ల లైసెన్సులను కూడా రద్దు చేసినట్లు వెల్లడించారు.

అధికారుల ఆకస్మిక తనిఖీలతో మెడికల్ షాపులు, హోటళ్ల నిర్వాహకుల్లో కలకలం నెలకొంది. అధికారులు తనిఖీలకు వస్తున్నారనే సమాచారంతో పలువురు వ్యాపారులు తమ దుకాణాలు, హోటళ్లను మూసివేసినట్లు తెలిసింది. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడే విధంగా నిబంధనలను ఉల్లంఘిస్తూ మందులు విక్రయించినా, నాణ్యత లేని లేదా కల్తీ ఆహార పదార్థాలను విక్రయించినా కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. ప్రజల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని ఇలాంటి తనిఖీలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.

## స్కూల్ విద్యార్థుల భద్రతే ప్రథమ ప్రాధాన్యం

## బస్సు డ్రైవర్లు, యాజమాన్యాలకు సీఐ రమేష్ దిశానిర్దేశం



**చిలకలూరిపేట , పెన్ పవర్, సెప్టెంబర్ 30 :**
రోడ్డు ప్రమాదాల నివారణలో పాఠశాలల యాజమాన్యాలు, స్కూల్ బస్సుల డ్రైవర్లు అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని చిలకలూరిపేట టౌన్ సీఐ రమేష్ స్పష్టం చేశారు. పల్నాడు జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు, బుధవారం చిలకలూరిపేట పట్టణ పోలీసు స్టేషన్లో పాఠశాలల యాజమాన్యాలు, బస్సు డ్రైవర్లతో సీఐ రమేష్ ప్రత్యేక అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సదస్సుకు అధ్యక్షత వహించిన ఆయన మాట్లాడుతూ పసిపిల్లల ప్రాణాలు డ్రైవర్ల చేతుల్లో ఉంటాయని, విద్యార్థులను బస్సు ఎక్కించేటప్పుడు, దింపేటప్పుడు అత్యంత అప్రమత్తంగా ఉంటూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా డ్రైవర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం సేవించి వాహనాలు నడపరాదని సీఐ రమేష్ కఠినంగా హెచ్చరించారు. విద్యార్థుల భద్రత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షిత ప్రయాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని సీఐ రమేష్ ఈ సందర్భంగా తెలిపారు.

## విద్యుత్ షాక్‌తో ఇద్దరు యువకులు మృతి

### మార్బుల్ పనులు చేస్తుండగా విషాద ఘటన.. తోటవారిపాలెం రంగారావుపేటలో అలుముకున్న విషాదఛాయలు





**చీరాల, సెప్టెంబరు 30, (పెన్ పవర్) :**
చీరాల మండలం తోటవారిపాలెం గ్రామంలోని రంగారావుపేటలో బుధవారం విషాద ఘటన చోటుచేసుకుంది.నూతన గృహం లో మార్బుల్ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై కత్తి ఇస్సాకు (22) తిరువీధుల శ్యామ్ (21) ఇద్దరు యువకులు మృతి చెందారు. మార్బుల్ పనుల్లో భాగంగా విద్యుత్ పరికరాలను వినియోగిస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు చెబుతున్నారు. విద్యుత్ షాక్ తీవ్రతకు ఇద్దరూ అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. మృతులు చీరాల దండుబాటలోని యానాది సంఘానికి చెందిన యువకులుగా స్థానికులు చెబుతున్నారు.ఈ ఘటనతో తోటవారిపాలెం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతుల పూర్తి వివరాలు, ప్రమాదానికి దారితీసిన కారణాలపై స్పష్టత రావాల్సి ఉంది. ఘటనపై పోలీసులు వివరాలు సేకరిస్తూ దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

## ఏ సమస్య ఉన్నా వెంటనే నా దృష్టికి తీసుకురండి ఎమ్మెల్యే నసీర్





**గుంటూరు, పెన్ పవర్, సెప్టెంబర్, 30,**
అన్నివీధులనుఅద్దంలా,పరిశుభ్రంగాతీర్చిదిద్దాలని, చెత్తాచెదారాలు ఎక్కడ కనిపించినా సహించబోనని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనార్టీస్ కమిటీ చైర్మన్ నసీర్ స్పష్టం చేశారు. బుధవారం నియోజకవర్గంలోని 12,13, 14 వార్డుల్లో ఎమ్మెల్యే నసీర్ పర్యటించారు. లాలాపేట, చౌత్ర సెంటర్, మంత్రుల బజార్, సంగడిగుంట, వడ్డెరగూడెం, క్రిస్టియన్ పేట ప్రాంతాలలో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజలతో స్వయంగా మాట్లాడి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు, ప్రధాన డ్రెయిన్లలో సిల్ట్ పేరుకుపోయి ఉండటాన్ని చూసి వెంటనే సంబంధిత మున్సిపల్ అధికారులను పిలిపించారు. ఎక్కడా మురుగు నిల్వలు ఉండకూడదని, వెంటనే దీనిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఆటంకం లేకుండా చూసుకోవాలన్నారు అవసరమైన చోట విద్యుత్ దీపాలు, స్తంభాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రోడ్ల నిర్మాణంలో నాణ్యత పాటించాలని, పారదర్శకంగా పూర్తి చేయాలని సూచించారు. మారుమూల ప్రాంతాలకు సైతం సీసీ రోడ్ల నిర్మాణానికి చర్యలు చేపట్టామన్నారు. డ్రెయిన్ల నిర్మాణంతోపాటు మంచినీటి పైపు లైన్లు ఏర్పాటు చేస్తున్నామని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మంచి పాలన అందిస్తున్నామని సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ స్పష్టం చేశారు. స్థానికంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న వెంటనే తనను సంప్రదించాలని భరోసా కల్పించారు.

# పునరుద్ధరించిన డిఎంహెచ్ ఓ కార్యాలయాన్ని ప్రారంభించిన కలెక్టర్





**గుంటూరు, పెన్ పవర్,సెప్టెంబర్ 30 :**
మరమ్మతులుచేసిపునరుద్ధరించినజిల్లావైద్యఆరోగ్యశాఖ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ బుధవారం ప్రారంభించారు. కార్యాలయాన్ని పరిశుభ్రంగా ఆహ్లాదభరితంగా ఉంచుకోవలసిన అవసరాన్ని తెలిపారు. కార్యాలయాల్లోని ఎక్కువ సమయం గడపడం జరుగుతుందని అటువంటి కార్యాలయాలను ఆహ్లాదకరంగా ఉంచటం వల్ల పనితీరు, సామర్థ్యం మెరుగుపడుతుందని పేర్కొన్నారు.
పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్
జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా సుదీర్ఘకాలం పనిచేసే బుధవారం పదవీ విరమణ చేసిన కె విజయ లక్ష్మిని జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. శేష జీవితం చక్కగా, సాఫీగా, ఆరోగ్యకరంగా సాగాలని ప్రజలకుఅవసరమైన వైద్య సేవలు అందించుటకు ఉపయోగించాలని ఆకాంక్షించారు.జిల్లాలోమంచిసేవలుఅందించినందుకుఅభినందించారు. వృత్తిని చక్కగా నిర్వర్తించిన వారు ఎప్పుడూ ప్రజల్లో గుర్తు ఉంటారని అన్నారు. స్ఫూర్తిదాయకమైన సేవలు అందించడం వలన స్వయం సంతృప్తి లభిస్తుందని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

# పేదల సంక్షేమమే లక్ష్యంగా గ్రామీణ వైద్యుల జాతీయ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి సిద్ధం -- కొండిశెట్టి సురేష్ బాబు

**విజయవాడ, పెన్ పవర్,సెప్టెంబర్ 30:**
విజయవాడ గాంధీనగర్‌లోని ప్రెస్ క్లబ్‌లో గ్రామీణ వైద్యుల జాతీయ పార్టీ ఏపీ స్టేట్ ఎలక్షన్ కమిషన్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కొండిశెట్టి సురేష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా. కోలా విజయ్ శేఖర్ గ్రామీణ వైద్యుల జాతీయ పార్టీ ఏపీ రాష్ట్ర ఎన్నికల కమిషన్ రిజిస్టర్ సర్టిఫికెట్ ఆవిష్కరణ చేసి అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు ఏపీ స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామీణ వైద్యుల జాతీయ పార్టీ పోటీ చేయనున్నట్లు సురేష్ బాబు వెల్లడించారు. పేదలకు ఉచిత వైద్యం, ఉచిత విద్య, ఉపాధి కల్పించడమే తమ పార్టీ ప్రధాన లక్ష్యమని తెలిపారు.
గ్రామీణ ప్రాంతాల్లో పేదలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు, వారి అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని చెప్పారు. యువతకు ఉపాధి అవకాశాలు, రైతులకు గిట్టుబాటు ధర, ప్రజలందరికీ అభివృద్ధి ఫలాలు అందేలా చర్యలు



తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.గ్రామీణ వైద్యులు, మీడియా ప్రతినిధుల సమస్యల పరిష్కారానికి కూడా తమ పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఆంజనేయులు ముళ్ళపూడి నాగేశ్వర రావు మౌలాలి మార్కాపురం విశాఖ పట్నం గుంటూరు ప్రకాశం జిల్లా ల నుండి సభ్యులు పాల్గొన్నారు

# ఆంధ్రప్రదేశ్‌లో మున్సిపల్ ఎన్నికల నగారా: అక్టోబర్ చివరి నాటికి నిర్వహణకు సన్నాహాలు



**పెన్ పవర్,సెప్టెంబర్ 30:అమరావతి:**
అమరావతి:ఆంధ్రప్రదేశ్‌లో పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై ఉత్కంఠ నెలకొంది. రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలను 2026 అక్టోబర్ చివరి నాటికి విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం గట్టి పట్టుదలతో ఉంది. ఈ మేరకు మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు ఏపీ ప్రభుత్వం ఇప్పటికే పూర్తిస్థాయిలో ఆమోదం తెలిపింది.
**ఎన్నికల ఏర్పాట్లు మరియు యంత్రాంగం వేగం:**
ఎన్నికల నిర్వహణకు అవసరమైన ప్రక్రియను అధికారులు అత్యంత వేగవంతం చేశారు.
క్షేత్రస్థాయిలో ఓటర్ల జాబితా రూపకల్పన పనులను ముమ్మరం చేశారు. వార్డుల విభజన ప్రక్రియను పూర్తి చేసే దిశగా చర్యలు చేపట్టారు. పోలింగ్ కేంద్రాల గుర్తింపు ప్రక్రియను అధికారులు పరిశీలిస్తున్నారు.
ఎన్నికలకు సంబంధించి రిజర్వ్‌డ్ ప్రక్రియను కూడా వేగవంతంగా పూర్తి చేసే పనిలో యంత్రాగం నిమగ్నమైంది.
రాష్ట్ర ఎన్నికల సంఘం త్వరలోనే ఇందుకు సంబంధించిన పూర్తిస్థాయి ఎన్నికల షెడ్యూల్‌ను అధికారికంగా విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది.
మున్సిపల్ ఎన్నికల ప్రకటన వెలువడుతుండటంతో రాష్ట్రంలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. ప్రధాన రాజకీయ పార్టీలన్నీ స్థానిక పోరుకు వ్యూహాలు సిద్ధం చేసుకుంటున్నాయి.

# సీఎం రేవంత్ రెడ్డి సిరిసిల్ల బహిరంగ సభకు వస్తున్న సందర్భంగా రాయికల్ పట్టణ బిజెపి నాయకులను ముందస్తు అరెస్టులు

**రాయికల్ పెన్ పవర్,సెప్టెంబర్ 30:**
సీఎం రేవంత్ రెడ్డి సిరిసిల్ల బహిరంగ సభకు వస్తున్న సందర్భంగా జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు కురుమల్లారెడ్డిని, నాయకులను ముందస్తు అరెస్టులు చేయడం జరిగింది
ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు మల్లారెడ్డి మాట్లాడుతూ మమ్ములను అరెస్టు చేయడశీ ఏశీతవరకు సమంజసమని రేవంత్ రెడ్డి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నాడని ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చమని అడగడం తప్పు ఎందుకు ఇలాంటి వాగ్దానాలు ఏశీదుకు చేయాలి అని తీవ్రంగా విమర్శించారు




# పంచ్‌చర్ షాపు నుంచి డీఎస్పీ వరకు.. వల్లేపు మౌనిక అరుదైన విజయగాథ

**పెన్ పవర్,సెప్టెంబర్ 30:పులివెందుల:**
పేదరికం ఏ సక్సెస్ కైనా అడ్డుకాదని, పట్టుదల ఉంటే ఎంతటి శిఖరాగ్రాలనైనా అధిరోహించవచ్చని నిరూపించారు పులివెందులకు చెందిన వల్లేపు మౌనిక. సాధారణ కుటుంబంలో జన్మించిన ఆమె, కష్టాలను ఓడిస్తూ గ్రూప్-1 పరీక్షల్లో అద్భుత ప్రతిభ కనబరిచారు.
గ్రూప్-1 పోటీ పరీక్షల్లో 315వ ర్యాంకు సాధించి, నేరుగా డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (డీఎస్పీ)గా ఎంపికై రాష్ట్రస్థాయిలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు.
**తల్లిదండ్రుల కష్టమే స్ఫూర్తి:**
మౌనిక తండ్రి ఒక సాధారణ పంచ్?చర్ షాపు నిర్వహిస్తూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్నారు. ఇక తల్లి కూలీ పనులు చేస్తూ బిడ్డలను ప్రయోజకులను చేయడానికి అహర్నిశలు శ్రమించారు. అమ్మానాన్నల కష్టాన్ని కళ్లారా చూసిన మౌనిక, వారి కన్నీళ్లను తుడవడమే లక్ష్యంగా కష్టపడి చదివారు. ఆర్థిక ఇబ్బందులు ఎన్ని ఎదురైనా వెనకడుగు వేయకుండా, సంకల్పబలంతో చదివి అనుకున్న లక్ష్యాన్ని సాధించి చూపించారు. విద్య, క్రమశిక్షణ, పట్టుదల ఉంటే ఎలాంటి ఉన్నత శిఖరాలనైనా చేరుకోవచ్చని వల్లేపు మౌనిక నేటి యువతకు రోటల్ మోడల్‌గా నిలిచారు. ఈ ఘన విజయం సాధించిన మౌనికను పలువురు అభినందిస్తున్నారు.




# ద్వాదశ జ్యోతిర్లింగాల దివ్య వైభవం: దేశవ్యాప్తంగా వెలసి ఉన్న పవిత్ర శైవ క్షేత్రాల సమగ్ర విశేషాలు

**పెన్ పవర్,సెప్టెంబర్ 30:**
అమరావతి:హిందూ సనాతన ధర్మంలో అత్యంత పరమ పవిత్రమైనవిగా, ముక్తి ప్రదాతలుగా భావించే ద్వాదశ జ్యోతిర్లింగాలు భారత దేశం నలుమూలలా దివ్యక్షేత్రాలుగా వెలసిల్లాయి. సాక్షాత్తుపరమేశ్వరుడుస్వయంభూవుగాఆవిర్భవించిన ఈ పవిత్ర పుణ్యక్షేత్రాలను దర్శించుకోవడం వల్లసకల పాపాలు హరించుకుపోయి, మోక్షప్రాప్తి కలుగుతుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. దేశ విదేశాల నుంచి నిత్యం లక్షలాది మంది భక్తులు ఈ పన్నెండు జ్యోతిర్లింగాలను దర్శించి తరిస్తుంటారు. సోమనాథుడి నుంచి ప్రారంభమై ఘృష్ణేశ్వరుడి వరకు వెలసి ఉన్న ఆ ద్వాదశ జ్యోతిర్లింగాల పూర్తి వివరాలు, క్షేత్రాల విశేషాలు మీకోసం ప్రత్యేకంగా... ద్వాదశ జ్యోతిర్లింగాలు – ప్రాంతాలు మరియు విశేషాలు:
**సోమనాథ్ (సౌరాష్ట్ర, గుజరాత్):**
భారతదేశంలోనే అత్యంత ప్రాచీనమైనదిగా మరియు మొదటి జ్యోతిర్లింగ క్షేత్రంగా సోమనాథ ఆలయం సర్వవ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది. సముద్ర తీరాన అద్భుతమైన వాస్తుశిల్పంతో అలరారుతున్న ఈ క్షేత్రానికి అపారమైన చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాధాన్యత ఉంది.
**మల్లికార్జున (శ్రీశైలం, ఆంధ్రప్రదేశ్):**
మన తెలుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీశైలంలో నల్లమల దట్టమైన అడవుల నడుమ, పవిత్ర కృష్ణానది తీరాన ఈ క్షేత్రం వెలసి ఉంది. ఇక్కడ అమ్మవారు భ్రమరాంబికా సమేతుడిగా శ్రీ మల్లికార్జున స్వామి భక్తుల కోర్కెలు తీరుస్తూ కొలువై ఉన్నారు.
**మహాకాళేశ్వర్ (ఉజ్జయిని, మధ్యప్రదేశ్):**
మధ్యప్రదేశ్‌లోని చారిత్రాత్మక నగరమైన ఉజ్జయినిలో క్షిప్రా నది తీరాన వెలసిన ఈ దివ్యక్షేత్రంలో మహాకాలుడు కొలువై ఉన్నాడు. ఇక్కడ తెల్లవారుజామున నిర్వహించే 'భస్మ హారతి' ప్రపంచవ్యాప్తంగా ఎంతో ప్రత్యేకతను సంతరించుకుంది.
**ఓంకారేశ్వర్ (మధ్యప్రదేశ్):**




పవిత్ర నర్మదా నది మధ్యలో ఉన్న ఒక ప్రత్యేకమైన ద్వీపంపై ప్రకృతి రమణీయత నడుమ ఈ క్షేత్రం వెలసింది. ఇక్కడి భూభాగం సహజంగానే 'ఓం'కార ఆకారంలో ఉండటం ఈ క్షేత్రం యొక్క అత్యంత అద్భుతమైన ప్రత్యేకత.
**కేదార్‌నాథ్ (ఉత్తరాఖండ్):**
హిమాలయ పర్వత శ్రేణులలో, మంచు కొండల నడుమ, అత్యంత ఎత్తైన క్షేత్రంగా కేదార్‌నాథ్ విరాజిల్లుతోంది. అత్యంత ప్రతికూల వాతావరణ పరిస్థితుల మధ్య ఉండే ఈ ఆలయం సంవత్సరంలో కేవలం కొన్ని నెలలు మాత్రమే భక్తుల దర్శనార్థం తెరువబడుతుంది.
**భీమశంకర్ (మహారాష్ట్ర):**
మహారాష్ట్రలోని సహ్యాద్రి పర్వత శ్రేణుల అడవులలో, పవిత్ర భీమా నది ఉద్భవించే ప్రాంతంలో ఈ జ్యోతిర్లింగం వెలసి ఉంది. చుట్టూ పచ్చని అడవులు, ప్రకృతి అందాల నడుమ ఈ క్షేత్రం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంటుంది.
**కాశీ విశ్వనాథ్ (వారణాసి, ఉత్తర ప్రదేశ్):**
త్రిశూలంపై నిలబడి ఉంటుందని ఆధ్యాత్మిక గ్రంథాలు వర్ణించే అత్యంత పవిత్ర వారణాసి (కాశీ) నగరంలో గంగానది తీరాన ఈ క్షేత్రం వెలసింది. మోక్షపురిగా పిలువబడే కాశీలో విశ్వనాథుని దర్శనం సర్వపాప హరమని భక్తుల నమ్మకం.
**త్రయంబకేశ్వర్ (నాసిక్, మహారాష్ట్ర):**
మహారాష్ట్రలోని నాసిక్ సమీపంలో, పవిత్ర గోదావరి నది ఉద్భవించే ప్రాంతం దగ్గర ఈ జ్యోతిర్లింగం ఉంది. ఇక్కడి లింగం బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల త్రిమూర్తుల స్వరూపంగా మూడు ముఖాలతో ప్రత్యేకంగా దర్శనమిస్తుంది.
**వైద్యనాథ్ (దేవఘర్ / పర్లి):**
భక్తుల సమస్త రోగాలను, భవరోగాలను నివారించే దివ్య వైద్యుడిగా శివుడు కొలువైన మహిమాన్విత క్షేత్రం వైద్యనాథ జ్యోతిర్లింగం. దేశవ్యాప్తంగా ఈ క్షేత్రానికి భక్తుల తాకిడి ఎప్పుడూ అధికంగా ఉంటుంది.
**నాగేశ్వర్ (ద్వారక, గుజరాత్):**
గుజరాత్‌లోని పవిత్ర ద్వారకా క్షేత్ర ప్రాంతంలో, సముద్ర తీరానికి సమీపంలో కొలువై ఉన్న శక్తివంతమైన జ్యోతిర్లింగం ఇది. భక్తులపాలిట కొంగు బంగారమై నాగేశ్వరుడు రక్షణగా నిలుస్తాడని నమ్ముతారు.
**రామేశ్వరం (తమిళనాడు):**
దక్షిణ భారతదేశంలో సముద్ర తీరాన వెలసిన అత్యంత ప్రముఖ పుణ్యక్షేత్రం రామేశ్వరం. సాక్షాత్తు శ్రీరామచంద్రమూర్తి తన హస్తాలతో స్వయంగా ప్రతిష్ఠించారని పురాణాల్లో చెప్పబడిన పవిత్ర జ్యోతిర్లింగ క్షేత్రం ఇది.
**ఘృష్ణేశ్వర్ (ఔరంగాబాద్, మహారాష్ట్ర):**
ద్వాదశ జ్యోతిర్లింగాలలో చివరిదైన ఈ దివ్య క్షేత్రం మహారాష్ట్రలోని చారిత్రాత్మక ఎల్లోరా గుహల సమీపంలో భక్తులకు దర్శనమిస్తోంది. శైవ క్షేత్రాలలో దీనికి విశేషమైన ప్రాముఖ్యత ఉంది.
ఈ పన్నెండు జ్యోతిర్లింగాల క్షేత్రాలను జీవితంలో ఒక్కసారైనా దర్శించుకోవడం ద్వారా మానవ జన్మ సార్థకమవుతుందని, భక్తుల కోరికలు నెరవేరుతాయని పండితులు పేర్కొంటున్నారు.

# జగన్ ఢిల్లీ పర్యటన: రాజకీయ ముర్గాలలో తీవ్ర చర్చ మరియు విశ్లేషణ

**పెన్ పవర్,సెప్టెంబర్ 30:అమరావతి:**
అమరావతి/న్యూఢిల్లీ:వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఢిల్లీ పర్యటనకు సంబంధించి రాజకీయ వర్గాలలో ప్రస్తుతం తీవ్రమైన చర్చ జరుగుతోంది. ఆయన గత రాజకీయ సరళిని, ప్రస్తుత పరిణామాలను బేరీజు వేస్తూ విశ్లేషకులు రకరకాల అంచనాలు వేస్తున్నారు.పర్యటనల నేపథ్యం **మరియు పరిమితులు:**
ముఖ్యమంత్రిగా అధికారంలో ఉన్న సమయంలో కూడా వైఎస్ జగన్ ఢిల్లీ పర్యటనలు చాలా పరిమితంగానే ఉండేవి.
రాష్ట్రపాలనావ్యవహారాలు,అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి పెట్టడంతో పాటు ప్రత్యేకంగా అవసరమైనప్పుడే ఆయన జాతీయ రాజధానికి వెళ్లేవారు. అయితే, 2024 శాసనసభ ఎన్నికలలో వైసీపీ ఓటమి చవిచూసిన తర్వాత ఆయన రాజకీయ వ్యూహాల్లోనూ, పర్యటనల్లోనూ స్పష్టమైన



మార్పు వచ్చింది. ఓటమి అనంతరం ఢిల్లీకి వెళ్లి, ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ శ్రేణులు మరియునాయకులపైఅక్రమకేసులుబనాయిస్తున్నారంటూఅప్పట్లోఆయననేరుగాధర్నా నిర్వహించడం రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం సృష్టించింది.
**వచ్చిన ఊహాగానాలు - వాస్తవాలు:**
ఇటీవలి కాలంలో వైఎస్ జగన్ ఢిల్లీ పర్యటనకు సంబంధించి జాతీయ స్థాయిలో పలు రకాల ఊహాగానాలు చక్కర్లు కొట్టాయి. దేశ ప్రధాని నరేంద్ర మోడీని, కేంద్ర హోంమంత్రి అమిత్ షాను ఆయన అపాయింట్‌మెంట్లు కోరారని,అలాగేపార్లమెంటులోరాబోయే డీలిమిటేషన్ బిల్లుకు మద్దతు తెలిపే విషయమై చర్చలు జరుపుతున్నారంటూ ప్రచారం జరిగింది. అయితే ఈ వార్తలన్నీ కేవలం ఊహాగానాలేనని, వాటిలో ఎలాంటి వాస్తవం లేదని రాజకీయ పరిశీలకులు స్పష్టం చేస్తున్నారు.
జాతీయ రాజకీయ పరిణామాలు:
ప్రస్తుతం కేంద్ర ఎన్నికల సంఘం పనితీరు మరియు దాని విధానాలపై జాతీయ స్థాయిలో ప్రతిపక్ష పార్టీలు తీవ్రమైన ఆందోళనలను వ్యక్తం చేస్తున్నాయి.
ఈ నేపథ్యంలో మారుతున్న జాతీయ రాజకీయ సమీకరణాలు, ప్రాంతీయ పార్టీల పాత్ర మరియు భవిష్యత్తు కార్యాచరణపై రాజకీయ వర్గాల్లో లోతైన చర్చ సాగుతోంది.

# హైదరాబాద్ ప్రజాబవాన్ ల్లో'సీఎం ప్రవాసీ ప్రజావాణి సందర్శించిన గల్ఫ్ సోషల్ వర్కర్స్‌ను సత్కరించినా ప్రజావాని ఇంచార్జ్ విజయలక్ష్మి

**జగిత్యాల జిల్లా పెన్ పవర్,సెప్టెంబర్ 30:**
గల్ఫ్ కార్మికుల సమస్యల పరిష్కారంలో సామాజిక సేవకులు, ప్రవాస సంఘాల పాత్ర కీలకం
హైదరాబాద్‌ప్రజాభవన్‌లోని 'సీఎం ప్రవాసీ ప్రజావాణి' వేదికపై గల్ఫ్ సామాజిక సేవకులు పొన్నం సత్యనారాయణ (దుబాయి) మరియు సౌదీ అరేబియా తెలుగు అసోసియేషన్ (సాటా) రియాద్ ప్రతినిధి ఖాజా ముజాములుద్దీన్ను మంగళవారం సత్కరించారు.
రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్‌పర్సన్, 'సీఎం ప్రజావాణి' ఇన్‌చార్జి గద్వాల్ విజయలక్ష్మి, స్టేట్ నోడల్ ఆఫీసర్ కె. విద్యాసాగర్ ఇద్దరు సామాజిక సేవకులను అభినందించారు.ఈ సందర్భంగా గల్ఫ్ కార్మికుల సమస్యల పరిష్కారంలో సామాజిక సేవకులు, ప్రవాస సంఘాల పాత్ర ఎంతో కీలకమని వారు పేర్కొన్నారు. ముఖ్యంగా ఎంబసీలు,కాన్సులేట్లతోసమన్వయం చేసుకుంటూ గల్ఫ్ కార్మికులకు అత్యవసర సమయాల్లో అందిస్తున్న సేవలను వారు అభినందించారు.
గల్ఫ్‌లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కార్మికులకు



అత్యవసర పరిస్థితుల్లో అండగా నిలుస్తూ, వారి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో సామాజిక సేవకులు చేస్తున్న కృషి ప్రశంసనీయమని తెలిపారు.
ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ ఎన్నారై అడ్వైజరీ కమిటీ వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి, సీఎం ప్రవాసీ ప్రజావాణి లైజన్ ఆఫీసర్ భార్గవి నద్దునూరి, వాలంటీర్లు గంగుల మురళీధర్ రెడ్డి, మహమ్మద్ బషీర్ అహ్మద్, అలాగే మహేష్ కె పి సాటా తెలంగాణ రిప్రజెంటేటివ్ తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా గల్ఫ్ సామాజిక సేవకులకు లభించిన ఈ ప్రత్యేక గుర్తింపుపై సాటా ఫౌండర్ మల్లేశం, సాటా రియాద్ అధ్యక్షులు శ్రీనివాస్ మచ్చ, మరియు రియాద్ ఉమెన్స్ అధ్యక్షులు శర్వాణి విద్యాధరణి మరియు సాట కోర్ టీమ్ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ, వారిని ప్రత్యేకంగా అభినందించారు.గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం సామాజిక సేవకులు చేస్తున్న సేవలకు లభిస్తున్న గుర్తింపు మరింత మంది సేవకులకు స్ఫూర్తినిస్తుందని సాటా నాయకత్వం పేర్కొంది.

# నాలుగు వేల నూట డెబ్బై ఒకటి పాఠశాలల్లో ఎస్ఎంసీ ఎన్నికలకు బ్రేక్: రేపు ఎన్నికల నిర్వహణ

**పెన్ పవర్,సెప్టెంబర్ 30:అమరావతి:**
అమరావతి:ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా సుమారు ముప్పై తొమ్మిది వేల ఎనిమిది వందల ఎనభై ఎనిమిది పాఠశాలల్లో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ (ఎస్ఎంసీ)ఎన్నికలువిజయవంతంగా ముగిశాయి. అయితే, పలు ప్రాంతాలలో చైర్మన్, వైస్ చైర్మన్ పదవుల విషయంలో వివిధ పార్టీల మధ్య రాజకీయ వివాదాలు చెలరేగడంతో నాలుగు వేల నూట డెబ్బై ఒకటి పాఠశాలల్లో ఈ ఎన్నికలు తాత్కాలికంగా వాయిదా పడ్డాయి.
**ఎన్నికల్లో రాజకీయ జోక్యమే కారణం:**



ప్రశాంత వాతావరణంలో, పూర్తిగా సామరస్యంగా జరగాల్సిన ఈ పాఠశాలల ఎన్నికల్లో రాజకీయ జోక్యం తగదని పలువురు విద్యావేత్తలు మరియు స్థానికులు తీవ్రంగా అభిప్రాయపడుతున్నారు. విద్యాలయాలనురాజకీయాలకుఅతీతంగాఉంచాలని, విద్యార్థులభవిష్యత్తునుదృష్టిలోఉంచుకునికమిటీలను ఎన్నుకోవాలని కోరుతున్నారు.
**వాయిదా పడిన చోట రేపు ఎన్నికలు:**
రాజకీయ వివాదాల కారణంగా వాయిదా పడిన పాఠశాలల్లో అక్టోబర్ 1వ తేదీన (రేపు) ఎన్నికలు నిర్వహించనున్నట్లు సంబంధిత అధికారులు అధికారికంగా తెలిపారు. ఎలాంటి ఉద్రిక్తతలు చోటుచేసుకోకుండా పటిష్ట పోలీసు భద్రత మధ్య ఈ ఎన్నికలు పూర్తి చేసేందుకు అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది.

# ఈసీ వివాదంలో టీడీపీ స్టాండ్ ఇదే.. మంత్రి లోకేశ్ కీలక వ్యాఖ్యలు!



**హైదరాబాద్ పెన్ పవర్:** జాతీయ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారిన ఎన్నికల కమిషన్ వివాదంపై టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి లోకేశ్ తొలిసారి స్పందించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ కేంద్ర ప్రభుత్వానికి అనుకూలంగా పనిచేస్తున్నారని విపక్షాలు తీవ్ర విమర్శలు చేస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ ఈ విషయంపై జాతీయ స్థాయిలో ఆందోళనలు చేయగా, ఎన్డీఏ మిత్రపక్షాలు కూడా ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టేలా వ్యాఖ్యలు చేశాయని అంటున్నారు. ఈ విషయంలో ఈసీ నిజాయితీని నిరూపించుకోవాలని టీడీపీ నేత శ్రీకృష్ణదేవరాయలు చేసిన వ్యాఖ్యలు హాట్ టాపిక్ అయ్యాయి. ఈ నేపథ్యంలో ఒక జాతీయ మీడియా చానల్ నిర్వహించిన కాంక్లేవ్ లో పాల్గొన్న మంత్రి లోకేశ్ ఈ వివాదంపై ఎదురైన ప్రశ్నకు ఆసక్తికరంగా సమాధానమిచ్చారని అంటున్నారు.ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ఏకపక్ష ధోరణితో వ్యవహరిస్తున్నారని, కమిషన్‌లోని ఇతర సభ్యుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవడం లేదని విపక్షాలు విమర్శలు చేస్తున్న విషయం తెలిసిందే. ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యున్నతంగా ఉండాల్సిన స్వయంప్రతిపత్త సంస్థలోనూ పారదర్శకత కొరవడిందంటూ జాతీయ స్థాయిలో ప్రతిపక్ష పార్టీలు పెద్దఎత్తున దుమారం రేపుతున్నాయి. ఈ తరుణంలో ఎన్డీయే కూటమిలోని టీడీపీ, ఎల్జేపీ వంటి మిత్రపక్షాలు ఈ వివాదాన్ని ఎలా చూస్తున్నాయనే దానిపై దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది.

**విమర్శలను తోసిపుచ్చిన లోకేశ్**

ఈ వివాదంపై జాతీయ మీడియా వేదికగా స్పందించిన నారా లోకేశ్.. ప్రతిపక్షాల వాదనలను గట్టిగా తిప్పకొట్టారు. ఎన్నికల్లో ఓటమి పాలైన ప్రతిసారీ నిందలను ఈసీపై, వ్యవస్థలపై నెట్టడం ప్రతిపక్షాలకు ఒక అలవాటుగా మారిందని ఆయన విమర్శించారు. ఈవీఎంల ట్యాంపరింగ్ లేదా ఈసీ పక్షపాత వైఖరిపై వస్తున్న ఆరోపణలను ప్రస్తావిస్తూ... ఒకవేళ ఈవీఎంలు అధికార పక్షానికి అనుకూలంగా పనిచేస్తే, కేరళ, తెలంగాణ వంటి రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ ఎలా గెలిచింది? అని లోకేశ్ సూటిగా ప్రశ్నించారు. దీనివల్ల ఈసీ తీరుపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణల్లో హేతుబద్ధత లేదని ఆయన స్పష్టం చేశారు.

**నిబంధనలపై స్పష్టత, వ్యవస్థలపై గౌరవం**

గతంలో టీడీపీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా ఎన్నికల ప్రక్రియ మరియు 'ఎస్ఐఆర్' (ూ×=) విధానంపై కొన్ని సందేహాలు తలెత్తిన విషయాన్ని లోకేశ్ గుర్తుచేశారు. అయితే, ఆ సందర్భంలో తాము కేవలం ఆరోపణలు చేయకుండా, నేరుగా ఎన్నికల కమిషన్‌ను సంప్రదించి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నామని తెలిపారు. ఒక రాజకీయ పార్టీగా వ్యవస్థలను అకారణంగా విమర్శించడం కంటే, అనుమానాలు ఉన్నప్పుడు అధికారులను కలిసి వాస్తవాలు తెలుసుకోవడం బాధ్యత అని ఆయన అభిప్రాయపడ్డారు. అంతేకాకుండా క్షేత్రస్థాయిలో ఓటర్ల జాబితాల సవరణ వంటి అంశాలపై పట్టుదలగా పనిచేయడమే అసలైన రాజకీయ పద్ధతి అని టీడీపీ నిరూపించిందని ఆయన పరోక్షంగా పేర్కొన్నారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ నిర్ణయాలు, కమిషన్‌లోని అంతర్గత భిన్నాభిప్రాయాలపై జాతీయ రాజకీయాలు వేడెక్కిన వేళ ఎన్డీయే కూటమి తరఫున నారా లోకేశ్ వ్యక్తం చేసిన అభిప్రాయాలు అత్యంత ప్రాధాన్యం సంతరించుకున్నాయని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న రాజకీయ విమర్శలను తిప్పకొడుతూ, ఎన్నికల సంఘంపై నమ్మకం ఉంచాలని ఇతర మిత్రపక్షాలకు లోకేశ్ ఇచ్చిన స్పష్టమైన సందేశం ఇచ్చారని అంటున్నారు. అంతేకాకుండా లోకేశ్ వ్యాఖ్యలు జాతీయ స్థాయిలో ఎన్డీయే మిత్రపక్షాల దృఢమైన వైఖరికి అద్దం పడుతున్నాయని అంటున్నారు.

# ఏబీవీ దెబ్బకు దిగి వచ్చిన ప్రభుత్వం.. రిటైర్డ్ ఐపీఎస్ తొలి విజయం

**హైదరాబాద్ పెన్ పవర్:** రిటైర్డ్ ఐపీఎస్ ఏబీ వెంకటేశ్వరరావు (ఏబీవీ) విమర్శలతో ప్రభుత్వం దిగి వచ్చింది. తప్పు ఎత్తి చూపితే సవరించుకుంటామని సంకేతాలిచ్చిందని అంటున్నారు. ప్రభుత్వ ప్రకటనలు, ఇతర కార్యక్రమాలలో ప్రోటోకాల్ పాటించడం లేదని ఇటీవల ఏబీవీ చేసిన విమర్శలు తీవ్ర చర్చనీయాంశం అయ్యాయి. అయితే ఈ విషయమై నేరుగా స్పందించని ప్రభుత్వం తాజాగా చేపట్టిన కార్యక్రమంలో ఆ పొరపాటు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంది. దీంతో ఏబీవీ విమర్శలు పనిచేశాయని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.



పేదలకు పట్టాభిషేకం పేరుతో విశాఖ, విజయవాడ తదితర ప్రధాన పట్టణాల్లో ప్రభుత్వ భూముల్లో ఇళ్లు నిర్మించుకున్న వారికి శాశ్వత హక్కులు కల్పించే కార్యక్రమం ప్రభుత్వం చేపట్టింది. ముందుగా విశాఖలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఆ సమయంలో పత్రికలకు జారీ చేసిన ప్రకటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ తోపాటు మంత్రి లోకేశ్ ఫొటోలను వేశారు. దీనిపై సోషల్ మీడియా వేదికగా ఏబీవీ ప్రశ్నలు సంధించారు. ప్రోటోకాల్ పాటించాల్సిన ప్రభుత్వం మంత్రులను కూడా పక్కన పెడుతున్నట్లు సంకేతాలిస్తోందని విమర్శలు గుప్పించారు. అంతేకాకుండా ప్రభుత్వ అధినేతగా ముఖ్యమంత్రి ఫొటో వేయవచ్చని, కానీ పవన్, లోకేశ్ ఫొటోలు ఏ విధంగా వేస్తారని నిలదీశారు. ప్రభుత్వాన్ని మీ ముగ్గురే నడిపేయొచ్చు కదా, మిగతా మంత్రులు ఎందుకు అంటూ ప్రశ్నలు సంధించారు.దీంతో ప్రభుత్వం ఆలోచనలో పడినట్లుగా చెబుతున్నారు. ఈ విషయంలో ఏబీవీ లేవనెత్తిన అభ్యంతరం సహేతుకమైనదని భావించిందని అంటున్నారు. ఫలితంగా విజయవాడలో బుధవారం నిర్వహించిన కార్యక్రమానికి సంబంధించి పత్రికలకు జారీ చేసిన ప్రకటనల్లో తొలిసారిగా రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఫొటో వేశారని చెబుతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత రెండేళ్లలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్, మంత్రి లోకేశ్ ఫొటోలతో మాత్రమే ప్రకటనలు ఇస్తున్నారని అంటున్నారు. కానీ ఏబీవీ విమర్శలతో ఇప్పుడు సంబంధిత మంత్రుల ఫొటో కూడా ప్రకటనల్లో ముద్రించాలని నిర్ణయించుకున్నట్లు చెబుతున్నారు. దీంతో ఏబీవీ ప్రభుత్వంపై విజయం సాధించారని పరిశీలకులు చమత్కరిస్తున్నారు.

ఇక రాజకీయాలపై ఆసక్తితో కొత్త పార్టీని ప్రారంభిస్తానని గతంలో ప్రకటించిన రిటైర్డ్ పోలీసు అధికారి ఏబీవీ గత కొంతకాలంగా రాష్ట్రంలోని పలు సామాజిక సమస్యలపై పోరాడుతున్నారు. ప్రధానంగా 22ఏ భూ సమస్యలతోపాటు ప్రభుత్వ కాంట్రాక్టులు, ప్రజాధనం దుర్వినియోగం అయ్యే అవకాశం ఉన్న పలు ప్రాజెక్టులపై నిపుణులతో కలిసి గళం విప్పుతున్నారు. సోషల్ మీడియా వేదికగా తన అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ ప్రభుత్వంపై పోరాడుతున్నారని అంటున్నారు. దీంతో ప్రభుత్వం కూడా ఏబీవీ చేసే విమర్శలపై ఓ కన్నేసినట్లు చెబుతున్నారు. నిజానికి ముఖ్యమంత్రి చంద్రబాబుకు అత్యంత సన్నిహితుడిగా గతంలో వ్యవహరించిన ఏబీవీ.. ఇప్పుడు ఎదురుతిరగటమే కాకుండా ప్రభుత్వాన్ని ఇరుకన పెట్టేలా చేస్తున్న విమర్శలు తీవ్ర చర్చనీయాంశం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆయన చేస్తున్న విమర్శల్లో సహేతుకమైన అంశాలు ఉంటే ప్రభుత్వం సరిదిద్దుకోవడం ద్వారా ఆయనతో సామరస్యంగా ఉండేందుకు ప్రాధాన్యమిస్తోందని అంటున్నారు.

# SR01 లోకల్ బాడీ ఎన్నికలు యధాతథం

**విజయవాడ, సెప్టెంబర్ 30 పెన్ పవర్:** స్థానిక ఎన్నికలపై ఎన్నికల సంఘం ఒక క్లారిటీ ఇచ్చింది. ఎన్నికలు ఇంకో రెండు నెలలు ఆలస్యం అవుతాయనే వార్తలను ఖండించింది. పుకార్లను నమ్మొద్దని ప్రజలను కోరింది. స్థానిక ఎన్నికలకు సంబంధించి ఏ సమాచారమైన మీడియా సమావేశం ద్వారా వెల్లడిస్తామని పేర్కొంది. సోషల్ మీడియాలో వస్తున్న సమాచారాన్ని నమ్మే ముందు.. సంబంధిత అధికారిక వెబ్‌సైట్‌లో ఉన్న వివరాలతో ధ్రువీకరించుకోవాలని సూచించింది. అలాగే స్థానిక ఎన్నికలపై పుకార్లు సృష్టించినా, ఫార్వార్డ్ చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.ఏపీ స్థానిక ఎన్నికలపై ఎన్నికల సంఘం కీలక ప్రకటన చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ మరో రెండు నెలలు ఆలస్యం అవుతుందనే వార్తలను ఖండించింది. ఈ పుకార్లలో ఎలాంటి వాస్తవం లేదని రాష్ట్ర ఎన్నికల సంఘం ఒక అధికారిక ప్రకటనలో స్పష్టం చేసింది. ఎన్నికల ఆలస్యంపై సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని కొట్టిపారేసింది. ఇందులో ఏ మాత్రం నిజం లేదని తేల్చి చెప్పింది. ఈ ఫేక్ వార్తలను ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మొద్దని తెలిపింది. ఓటర్ల జాబితాలు, రిజర్వేషన్ల కోర్టు కేసులపై క్లారిటీ వచ్చాకే ప్రక్రియ ప్రారంభమవుతుందనే ప్రచారంలో నిజం లేదని ఏపీ ఎస్ఈసీ వెల్లడించింది. స్థానిక ఎన్నికలపై కొందరు ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నారని, ఇలాంటి కల్పిత సమాచారాన్ని ఇతరులకు పంపించ వద్దని ఎన్నికల సంఘం కోరింది.ఏపీ స్థానిక ఎన్నికల సమాచారాన్ని మీడియా సమావేశాల ద్వారా వెల్లడిస్తామని ఎన్నికల సంఘం స్పష్టంగా చెప్పింది. ఎన్నికల కమిషన్ పేరుతో కల్పిత, తప్పుదారి పట్టించే లేదా అనధికారిక సమాచారాన్ని పుట్టించినా, ఫార్వార్డ్ చేసినా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని కూడా హెచ్చరించింది. సోషల్ మీడియా, వాట్సాప్‌ల ద్వారా వచ్చే మెసెజ్‌లను నమ్మే ముందు ఎస్ఈసీ అధికారిక వెబ్‌సైట్, అధికారిక ప్రకటనల ద్వారా సమాచారాన్ని ధ్రువీకరించుకోవాలని సూచించింది.ఏపీలో మండల ప్రజా పరిషత్‌లు, జిల్లా ప్రజా పరిషత్‌ల ఐదేళ్ల పదవీకాలం ముగిసిన నేపథ్యంలో ఎన్నికల నిర్వహణపై ఆసక్తి నెలకొంది. ఇప్పటికే రాష్ట్రంలో 123 పట్టణ స్థానిక సంస్థలకు మున్సిపల్ ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించినట్టు తెలుస్తుంది. అయితే ఎన్నికల తేదీ, పూర్తి షెడ్యూల్ ఇంకా అధికారికంగా వెలువడ లేదు. కానీ ఇప్పటికే పట్టణాలు, పల్లెల్లో ఈ ఎన్నికల హడావిడి కనిపిస్తుంది. రాజకీయ పార్టీలు కూడా స్థానిక ఎన్నికల కోసం సన్నాహాలు చేసుకుంటున్నాయి. కాగా గత 2021 మున్సిపల్ ఎన్నికల్లో పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ గెలుపొందింది. కార్పొరేషన్ వార్డుల లెక్కలోనూ ఆ పార్టీ ఆధిపత్యం సాధించింది. మరి 2026 స్థానిక ఎన్నికల్లో ఎవరిదీ పై చేయిగా ఉండబోతుందనే అంశం ఆసక్తికరంగా మారింది.

## పల్లె పండుగ 3.0

**నెల్లూరు, సెప్టెంబర్ 30 పెన్ పవర్: :** వైసీపీ ఐదేళ్ల హయాంలో పంచాయతీరాజ్ వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమై, కనీస రహదారుల నిర్వహణ లేక రాష్ట్రంలోని పల్లెలు తీవ్ర అంధకారంలోకి వెళ్లిన సమయంలో పవన్ కల్యాణ్ డిప్యూటీ సీఎం అయ్యారు. నిధుల కేటాయింపులు, పారదర్శక పాలన , స్వర్ణ పంచాయతీ పోర్టల్ వంటి విప్లవాత్మక సంస్కరణలతో ఆగిపోయిన నిధులను పంచాయతీలకు మళ్లించి వ్యవస్థకు కొత్త ఊపిరి పోశారు. ఆయన పట్టుదలతో శాఖలో పనులు వేగవంతమై, గతంలో ఎన్నడూ లేని విధంగా 13,218 పంచాయతీల్లో ఒకే రోజు గ్రామసభలు నిర్వహించి ప్రపంచ రికార్డు సృష్టించడం పవన్ కళ్యాణ్ నాయకత్వ పటిమకు నిదర్శనంగా నిలిచింది.పవన్ కళ్యాణ్ నేతృత్వంలో పంచాయతీరాజ్ శాఖ చేపట్టిన అపూర్వమైన చర్యలతో రాష్ట్రవ్యాప్తంగా గుంతలమయమైన రహదారులకు మహర్దశ పడుతోంది. ఉపాధి హామీ నిధులను సమర్థవంతంగా వినియోగిస్తూ, గత పల్లె పండుగ 1.0, 2.0 విడతల్లో వేలాది కిలోమీటర్ల సీసీ, బీటీ రోడ్లను, మినీ గోకులాలు , ఇతర మౌలిక వసతులను రికార్డు సమయంలో పూర్తి చేసి పవన్ కళ్యాణ్ తమ శాఖ సామర్థ్యాన్ని నిరూపించారు. గ్రామీణ ప్రాంత ప్రజల రవాణా కష్టాలను తీర్చడమే ధ్యేయంగా, ప్రాధాన్యత క్రమంలో అన్ని ప్రధాన రహదారులను సురక్షితంగా మార్చేందుకు ఆయన ప్రణాళికాబద్ధంగా అడుగులు వేశారు.ఈ దిశగా పంచాయతీరాజ్ శాఖను మరింత పరుగులు పెట్టిస్తూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కలిసి నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గంలో ప్రతిష్టాత్మక పల్లె పండుగ 3.0 కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. రూ. 11,085 కోట్ల భారీ నిధులతో గ్రామీణ రూపురేఖలను మార్చేలా డిజైన్ చేసిన ఈ ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలో మౌలిక సదుపాయాల విప్లవానికి తెరలేపారు. గ్రామీణ పేదరికం నిర్మూలనతో పాటు మౌలిక వసతుల కల్పనలో పంచాయతీరాజ్ శాఖ శరవేగంగా నిర్ణయాలు తీసుకోవడం పవన్ విజన్‌కు అద్దం పడుతోంది.ఈ పల్లె పండుగ 3.0 ద్వారా పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని పంచాయతీరాజ్ శాఖ ఏకంగా 15,500 కిలోమీటర్ల మేర రవాణా సౌకర్యాలను విస్తరించనుంది. ఇందులో రూ. 7,550 కోట్లతో 9,500 కిలోమీటర్ల బీటీ రోడ్ల పనులు, రూ. 2,700 కోట్లతో 6,000 కిలోమీటర్ల సీసీ రోడ్ల నిర్మాణ పనులను వేగవంతం చేస్తున్నారు. వీటితో పాటు పాడి రైతుల కోసం రూ. 300 కోట్లతో 22,000 మినీ గోకులాలు, రూ. 225 కోట్లతో ఉద్యాన పంటల పెంపకం, రూ. 110 కోట్లతో మ్యాజిక్ డ్రెయిన్లు , రూ. 200 కోట్లతో పంచాయతీ భవనాలు, బస్ షెల్టర్ల నిర్మాణాన్ని చేపడుతున్నారు. పవన్ కళ్యాణ్ ప్రత్యేక శ్రద్ధ, నిరంతర పర్యవేక్షణతో పంచాయతీరాజ్ శాఖ నేడు దేశంలోనే నంబర్ వన్ స్థానానికి దిశగా అడుగులు వేస్తోంది.

## ఓవర్‌డ్రాఫ్ట్ సంక్షోభం నుంచి స్వయం సమృద్ధి దిశగా ఏపీ !

**విజయవాడ,సెప్టెంబర్ 30 పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ గత రెండేళ్లలో విప్లవాత్మకమైన మార్పును సాధించింది. నిత్యం ఓవర్‌డ్రాఫ్ట్‌పై ఆధారపడే దయనీయ పరిస్థితి నుంచి సొంత కాళ్లపై నిలబడే స్వయం సమృద్ధి స్థాయికి రాష్ట్ర ఆర్థిక శాఖ చేరుకుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అమలు చేస్తున్న కఠినమైన ఆర్థిక క్రమశిక్షణ, నిధుల వినియోగంలో పాటిస్తున్న విచక్షణ రాష్ట్ర ఆర్థిక మూలాలను పటిష్టం చేశాయి. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ప్రతి నెలా ఖజానా నిర్వహణకు, ఉద్యోగుల జీతభత్యాల కోసం ఓవర్‌డ్రాఫ్ట్ తీసుకోవడం సర్వసాధారణంగా మారగా.. ప్రస్తుతం ఆ పరిస్థితి పూర్తిగా మారిపోయిందనడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారిక నివేదికలే అద్దం పడుతున్నాయి.ఆర్బీఐ విడుదల చేసిన ఫైనాన్షియల్ అకామడేషన్ అవైల్డ్ బై స్టేట్ గవర్నమెంట్స్ గణాంకాల ప్రకారం.. 2026 ప్రారంభ నెలల్లో ఏపీ ఆర్థిక క్రమశిక్షణ ఎంత వేగంగా పుంజుకుందో స్పష్టంగా తెలుస్తోంది. 2026 ఏప్రిల్ నెలలో రాష్ట్రం ఓవర్‌డ్రాఫ్ట్ సదుపాయాన్ని కేవలం ఒక్క రోజు మాత్రమే వినియోగించుకోగా , ఆ తర్వాతి నెల అయిన మే-2026 నాటికి ఓవర్‌డ్రాఫ్ట్ రోజుల సంఖ్య జీరోకు పడిపోయింది. అంటే మే నెలలో రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఓడీ తీసుకోకుండా తన అవసరాలను స్వయంగా తీర్చుకోగలిగింది. దేశంలో పలు ఇతర రాష్ట్రాలు ఇప్పటికీ భారీగా ఓడీ, వేస్ అండ్ మీన్స్ అడ్వాన్సులపై ఆధారపడుతుండగా.. ఆంధ్రప్రదేశ్ మాత్రం నెల రోజుల్లోనే ఓడీ రహిత రాష్ట్రంగా నిలవడం విశేషం.కేవలం ఓవర్‌డ్రాఫ్ట్ మాత్రమే కాకుండా, తాత్కాలిక నగదు కొరతను అధిగమించేందుకు తీసుకునే వేస్ అండ్ మీన్స్ అడ్వాన్సెస్ వినియోగం కూడా గణనీయంగా తగ్గిపోయింది. 2026 ఏప్రిల్ నెలలో 8 రోజుల పాటు సగటున రూ.1,996 కోట్ల చొప్పున డబ్ల్యూఎంఏ తీసుకోగా.. మే నెల నాటికి అది సగానికి సగం తగ్గి కేవలం 4 రోజులకు, సగటున రూ.466.25 కోట్లకు పరిమితమైంది. అలాగే ప్రభుత్వం తన వద్ద ఉన్న సెక్యూరిటీలను హామీగా ఉంచి తీసుకునే స్పెషల్ డ్రాయింగ్ ఫెసిలిటీ కూడా ఏప్రిల్‌లో 25 రోజుల పాటు సగటున రూ. ?7,181 కోట్లు ఉండగా, మే నాటికి 21 రోజులకు, సగటు మొత్తం రూ.6,225.92 కోట్లకు తగ్గింది. ఆర్బీఐ సదుపాయాలపై ప్రభుత్వం క్రమంగా ఆధారాన్ని తగ్గించుకుంటూ వస్తోందనడానికి ఈ సంఖ్యలే నిదర్శనం.గత ప్రభుత్వ హయాంలో విచ్చలవిడిగా చేసిన అప్పులు, అడ్డగోలు నిధుల మళ్లింపులతో రాష్ట్ర ఖజానా దివాళా అంచున నిలిచిన సంగతి తెలిసిందే. అయితే ప్రస్తుత ప్రభుత్వం ఆదాయ వనరులను సమర్థవంతంగా సమీకరించుకుంటూ, అనవసర ఖర్చులకు కళ్లెం వేస్తూ ఆర్థిక నిర్వహణను పకడ్బందీగా చేపట్టింది. సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తూనే, అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తూ ఖజానాను స్వయం సమృద్ధి దిశగా నడిపించడంలో ఆర్థిక శాఖ విజయం సాధించింది. ఓవర్‌డ్రాఫ్ట్ అనే పదం వినపడకుండా సొంత రాబడులతో రాష్ట్ర రథాన్ని ముందుకు తీసుకెళ్తున్న ప్రస్తుత ఆర్థిక నిర్వహణే ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ ప్రగతికి అసలైన వెన్నెముకగా నిలుస్తోంది.

## విశాఖలో మల్లారెడ్డి వర్శిటీ

**విశాఖపట్టణం, సెప్టెంబర్ 30 పెన్ పవర్:** తెలంగాణలో బలమైన ఇంజనీరింగ్, మెడికల్ , ప్రైవేట్ విశ్వవిద్యాలయ వ్యవస్థను నిర్మించిన బిఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి చామకూర మల్లా రెడ్డి.. ఇప్పుడు తన దృష్టిని ఆంధ్రప్రదేశ్ వైపు సారిస్తున్నారు. తెలంగాణలో మల్లా రెడ్డి యూనివర్సిటీ'తో పాటు డీమ్డ్ విశ్వవిద్యాలయ హోదాతో విద్యా రంగాన్ని ఏలిన మల్లా రెడ్డి గ్రూప్, ఆంధ్రప్రదేశ్‌లో తన విద్యా వ్యాపారాన్ని అత్యంత వేగంగా విస్తరిస్తోంది. ఏపీలోని ప్రధాన నగరాలు, ఉమ్మడి జిల్లాలను లక్ష్యంగా చేసుకుని రీజినల్ క్యాంపస్‌లు, శాటిలైట్ క్యాంపస్‌లు , ఆఫ్-క్యాంపస్ సెంటర్ల ఏర్పాటుకు మల్లా రెడ్డి విద్యా సంస్థల యాజమాన్యం ప్రణాళికలను వేగవంతం చేసింది.ఈ విస్తరణ ప్రణాళికలో భాగంగా ఏపీ ఐటీ, ఆర్థిక రాజధాని విశాఖపట్నంలో మల్లా రెడ్డి డీమ్డ్ యూనివర్సిటీ ఆఫ్-క్యాంపస్ పేరుతో భారీ ఆఫ్-క్యాంపస్ సెంటర్‌ను ఇప్పటికే ప్రారంభించారు. యూజీసీ అనుమతులతో ఏర్పాటు చేసిన ఈ క్యాంపస్‌లో ఇంజనీరింగ్, మేనేజ్‌మెంట్, హెల్త్‌కేర్ విభాగాల్లో అత్యాధునిక కోర్సులను ఆఫర్ చేస్తున్నారు. విశాఖతో పాటు రాజధాని అమరావతి పరిధిలోని విజయవాడ, గుంటూరు బెల్ట్‌తో పాటు రాయలసీమ కేంద్రమైన తిరుపతి, కర్నూలు జిల్లాల్లోనూ కొత్త క్యాంపస్‌ల నిర్మాణానికి భూముల సేకరణ, అనుమతుల ప్రక్రియను వేగంగా పూర్తి చేస్తున్నట్లు సమాచారం. తిరుపతిలో ఓ కాలేజీని కొని ఇప్పటికే ఆఫ్ క్యాంపస్ ను ప్రారంభించారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రైవేట్ విశ్వవిద్యాలయాలు, ఉన్నత విద్యాసంస్థల స్థాపనకు ఇస్తున్న ప్రోత్సాహకాలు మల్లా రెడ్డి గ్రూప్‌కు కలిసివస్తున్నాయి. తెలంగాణకు చెందిన వేలాది మంది ఏపీ విద్యార్థులు ప్రతిఏటా మల్లా రెడ్డి విద్యాసంస్థల్లో చేరుతున్నందున నేరుగా ఏపీలోని స్థానిక ప్రాంతాల్లోనే నాణ్యమైన మౌలిక వసతులతో క్యాంపస్‌లను అందుబాటులోకి తెస్తే డిమాండ్ మరింత పెరుగుతుందని యాజమాన్యం అంచనా వేస్తోంది. పరిశ్రమల అవసరాలకు తగ్గట్టుగా ఎఐ , డేటా సైన్స్, పారామెడికల్ . లైఫ్ సైన్సెస్ కోర్సులపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ఏపీ విద్యార్థులను ఆకట్టుకునే వ్యూహంతో అడుగులు వేస్తున్నారు.మల్లా రెడ్డి విద్యా సంస్థల ఈ అగ్రెసివ్ నెట్‌వర్క్ విస్తరణతో ఆంధ్రప్రదేశ్‌లోని సంప్రదాయ ప్రైవేట్ కాలేజీలు , కార్పొరేట్ విద్యా సంస్థలకు గట్టి పోటీ ఎదురుకాబోతోంది. పొలిటికల్ ఇమేజ్, బ్రాండ్ మార్కెటింగ్, తక్కువ రుసుములతో కూడిన హామీలు, ప్లేస్‌మెంట్స్ నెట్‌వర్క్‌ను చూపించి ఏపీ ఉన్నత విద్యా మార్కెట్‌లో తమ ఆధిపత్యాన్ని నిలుపుకోవాలని మల్లా రెడ్డి గ్రూప్ చూస్తోంది. రాబోయే రెండు మూడేళ్లలో ఏపీలోని ప్రధాన జిల్లాలన్నింటికీ తమ విద్యా నెట్‌వర్క్‌ను విస్తరించి, రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ తిరుగులేని విద్యా సామ్రాజ్యంగా ఎదగడమే లక్ష్యంగా మల్లా రెడ్డి తన ప్లాన్‌ను అమలు చేస్తున్నారు

# కల్కి 2'లో సుమతి పాత్ర ఏంటి?.. దీపిక ఎగ్జిట్‌తో మరింత ఆసక్తికరంగా మారిన కథ

ప్రభాస్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన 'కల్కి 2898-ఏడీ' సినిమాకు కొనసాగింపుగా రాబోతున్న 'కల్కి 2'పై ప్రేక్షకుల్లో భారీ ఆసక్తి నెలకొంది. తొలి భాగంలో కీలకంగా నిలిచిన సుమతి పాత్ర సీక్వెల్‌లో ఎలా ఉండబోతోందన్న అంశం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఈ పాత్రను తొలి సినిమాలో దీపికా పదుకొణే పోషించగా.. ఆమె సీక్వెల్ నుంచి తప్పుకోవడంతో సుమతి పాత్ర భవితవ్యంపై పలు ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

**సుమతి పాత్ర చుట్టూనే తొలి భాగం కథ**

'కల్కి 2898-ఏడీ' కథలో సుమతి పాత్రకు ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. ఆమె గర్భంలో పెరుగుతున్న శిశువు భవిష్యత్తులో కల్కి అవతారంగా మారుతాడనే అంశాన్ని కథలో కీలకంగా చూపించారు. దీంతో సుమతిని రక్షించేందుకు జరిగే ప్రయత్నాలు, ఆమెను వెంబడించే శక్తుల మధ్య సంఘర్షణ కథలో ప్రధాన అంశంగా నిలిచింది.



దీపికా పదుకొణే ఈ పాత్రలో నటించారు. అయితే 'కల్కి 2' నిర్మాణానికి సంబంధించిన విషయాల్లో ఆమె ప్రాజెక్ట్ నుంచి బయటకు వచ్చినట్లు వార్తలు వచ్చాయి. దీంతో సుమతి



పాత్రను కొనసాగించేందుకు మరో నటిని ఎంపిక చేస్తారా? లేక తొలి భాగంలోనే ఉన్న దృశ్యాలతో పాత్రను ముగిస్తారా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.



**కొత్త పాత్రలు ఉండవన్న దర్శకుడి వ్యాఖ్యలు**

'కల్కి 2'లో కొత్తగా పెద్దగా కొత్త పాత్రలను పరిచయం చేయడం లేదని దర్శకుడు నాగ్ అశ్విన్ చేసిన వ్యాఖ్యలు ఈ చర్చకు మరింత ప్రాధాన్యం తెచ్చాయి. తొలి భాగంలో పరిచయమైన పాత్రలే సీక్వెల్‌లోనూ కొనసాగుతాయని ఆయన పేర్కొన్నట్లు సమాచారం.దీంతో సుమతి పాత్ర విషయంలో చిత్రబృందం ఎలాంటి నిర్ణయం తీసుకుందనే ఆసక్తి పెరిగింది. ఒకవేళ సుమతి పాత్రలో మరో నటిని తీసుకున్నా.. అది కొత్త పాత్ర కాకుండా ఇప్పటికే ఉన్న పాత్రకు కొనసాగింపుగానే పరిగణించే అవకాశం ఉంది.

**కథలో కీలక మలుపు ఉంటుందా?**

దీపికా పదుకొణే తప్పుకోవడం నేపథ్యంలో సుమతి పాత్రను కథ ప్రారంభంలోనే ముగిస్తారా? లేక ఆమె కథను మరో మలుపుతో ముందుకు తీసుకెళ్తారా? అనే విషయంపై ప్రస్తుతం స్పష్టత లేదు. దీనిపై సోషల్ మీడియాలో, సినీ వర్గాల్లో వివిధ రకాల చర్చలు జరుగుతున్నాయి.

మరోవైపు 'కల్కి 2'లో ప్రభాస్ పోషిస్తున్న భైరవ, కమల్ హాసన్ పాత్ర యాస్కిన్, అమితాబ్ బచ్చన్ పోషిస్తున్న అశ్వత్థామ పాత్రల మధ్య సంఘర్షణ మరింత కీలకంగా ఉండబోతుందనే అంచనాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో సుమతి పాత్ర కథలో ఎంతవరకు కొనసాగుతుందనేది ఆసక్తికరంగా మారింది.

**థియేటర్లలోనే అసలు సమాధానం?**

సినిమాకు సంబంధించిన కీలక కథాంశాలను చిత్రబృందం బయటకు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. సుమతి పాత్రకు సంబంధించిన విషయాల్లోనూ ఇప్పటివరకు అధికారికంగా పూర్తి వివరాలు వెల్లడికాలేదు. అందువల్ల ప్రస్తుతం వినిపిస్తున్న అంశాలను ఊహాగానాలుగానే చూడాలి.సుమతి పాత్రకు ఎలాంటి ముగింపు ఇస్తారు? ఆమె కథ 'కల్కి 2'లో ఏ మలుపు తీసుకుంటుంది? అనే ప్రశ్నలకు సినిమా విడుదలైన తర్వాతే స్పష్టమైన సమాధానం లభించే అవకాశం ఉంది. ఇప్పటికే 'కల్కి 2'పై ఉన్న అంచనాలకు ఈ అంశం మరింత ఆసక్తిని జోడిస్తోంది.

# వన్డేల్లో రోహిత్ శర్మ అరుదైన ఘనత.. 12 వేల పరుగుల క్లబ్‌లో హిట్‌మ్యాన్

ఈ ఘనత సాధించిన భారత మూడో క్రికెటర్‌గా రికార్డ్

వేగంగా ఈ మైలురాయి చేరిన రెండో ఆటగాడిగా హిట్‌మ్యాన్

సచిన్, కోహ్లీల తర్వాత ఈ క్లబ్‌లో చేరిన భారత బ్యాటర్

గౌహతిలో వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్‌లో ఈ ఘనత



భారత క్రికెట్ జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ తన పేరిట మరో అరుదైన మైలురాయిని లిఖించుకున్నాడు. వన్డే క్రికెట్‌లో 12,000 పరుగుల మార్కును అధిగమించాడు. గువాహటి బర్సపరా స్టేడియంలో వెస్టిండీస్‌తో బుధవారం జరిగిన రెండో వన్డేలో ఈ ఘనత సాధించాడు. ఈ అరుదైన క్లబ్‌లో చేరిన మూడో భారత బ్యాటర్‌గా, ప్రపంచవ్యాప్తంగా ఏడో ఆటగాడిగా నిలిచాడు.

రోహిత్ శర్మ కేవలం 282 ఇన్నింగ్స్‌లలోనే 12 వేల పరుగుల మైలురాయిని చేరుకోవడం గమనార్హం. తద్వారా వన్డేల్లో అత్యంత వేగంగా ఈ ఘనతను అందుకున్న రెండో ఆటగాడిగా అతను రికార్డు నెలకొల్పాడు. ఈ జాబితాలో విరాట్ కోహ్లీ (242 ఇన్నింగ్స్‌లు) అగ్రస్థానంలో ఉండగా, 300 ఇన్నింగ్స్‌లలో ఈ ఫీట్ సాధించిన సచిన్ టెండూల్కర్‌ను రోహిత్ అధిగమించాడు. భారత ఆటగాళ్లలో సచిన్, కోహ్లీ తర్వాత ఈ మైలురాయిని చేరిన క్రికెటర్‌గా రోహిత్ శర్మ నిలిచాడు. ప్రస్తుత మ్యాచ్‌లో అద్భుతమైన ఫామ్‌ను కనబరిచిన రోహిత్, అర్ధ సెంచరీతో రాణించాడు. తన కెరీర్‌లో ఇప్పటివరకు అతను 34 సెంచరీలు, 62 అర్ధ సెంచరీలు నమోదు చేశాడు. వన్డేల్లో మూడు డబుల్ సెంచరీలు బాదిన ఏకైక ఆటగాడిగా, అత్యధిక వ్యక్తిగత స్కోరు (264 నాటౌట్) సాధించిన బ్యాటర్‌గా రోహిత్ పేరిట అసాధారణ రికార్డులు ఉన్నాయి.

# హాకీలో ఫైనల్‌కు దూసుకెళ్లిన భారత్.. కొరియాకు షాక్, గోల్డ్ కోసం చైనాతో పోరు!

జపాన్ వేదికగా జరుగుతున్న 2026 ఆసియా క్రీడలలో భారత మహిళల హాకీ జట్టు అద్భుత ప్రదర్శనతో చరిత్ర సృష్టించింది. ఉత్కంఠభరితంగా సాగిన సెమీఫైనల్ పోరులో పటిష్టమైన దక్షిణ కొరియా జట్టును 2-0 గోల్స్ తేడాతో ఓడించి ఘన విజయం సాధించింది. ఈ విజయంతో సలీమా టెటే నేతృత్వంలోని భారత వనితలు నేరుగా ఫైనల్‌లోకి ప్రవేశించడమే కాకుండా, స్వర్ణ పతకం కోసం చైనాతో తలపడేందుకు రెడీ అయ్యారు.

**ఇషికా గోల్‌తో వీడిన డెడ్‌లాక్.. అదరగొట్టిన ఇండియా:**

మొదటి మూడు క్వార్టర్ల పాటు ఇరు జట్ల మధ్య నువ్వా నేనా అన్నట్లు హోరాహోరీగా సాగిన ఈ మ్యాచ్‌లో సౌత్ కొరియా డిఫెన్స్ చాలా పటిష్టంగా ఉండడంతో ఎలాంటి గోల్స్ నమోదు కాలేదు. కానీ మ్యాచ్ తారాస్థాయికి చేరుకున్న తరుణంలో.. 44వ నిమిషంలో టీమిండియా ప్లేయర్ ఇషికా అద్భుతమైన గోల్ సాధించి జట్టుకు గోల్స్ ఖాతా తెరిచింది. సుదీర్ఘంగా కొనసాగిన డెడ్‌లాక్‌ను బ్రేక్ చేసిన ఈ గోల్ మ్యాచ్ స్వరూపాన్ని పూర్తిగా మార్చేసింది.

**కెప్టెన్ సలీమా టెటే సూపర్ రన్.. భారత్ డబుల్ లీడ్:**

ఇక ఆ తరువాత నాలుగో, చివరి క్వార్టర్‌లో భారత జట్టు మరింత దూకుడు పెంచింది. జట్టు కెప్టెన్ సలీమా టెటే మిడ్-ఫీల్డ్ నుంచి ఎంతో చాకచక్యంగా డ్రిబ్లింగ్ చేస్తూ కొరియా షూటింగ్ సర్కిల్‌లోకి మెరుపు వేగంతో దూసుకెళ్లింది. ఆమె సృష్టించిన అద్భుతమైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఇండియా ఆధిక్యాన్ని 2-0కి పెంచారు. చివరి వరకు ప్రత్యర్థికి ఎలాంటి అవకాశం ఇవ్వకుండా అద్భుతమైన డిఫెన్స్‌తో మ్యాచ్‌ను కైవసం చేసుకున్నారు.

**స్వర్ణ పతక పోరులో చైనాతో ఢీ:**

ఈ సెమీఫైనల్ విజయంతో ఆసియా క్రీడల ఫైనల్‌కు దూసుకెళ్లిన భారత జట్టు, పసిడి పతకం కోసం చైనా జట్టుతో తలపడనుంది. గ్రూప్ దశ నుంచి అజేయంగా దూసుకొస్తున్న ఇండియన్ హాకీ అమ్మాయిలు, ఫైనల్‌లోనూ అదే జోరును కొనసాగించి దేశానికి స్వర్ణ పతకం అందించాలని కోట్లాది మంది భారతీయులు కోరుకుంటున్నారు.




Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at Dno 6-5-25, medara bazar, 16 th ward, near Oid bus stand, Bapatla editor GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/25/A2233, editorpenpower@gmail.com